ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై	విజంటుద్వారా రు. పై
1 సంవత్సరము	62 00	44 00
6 నెలలు	31 00	22 00
3 నెలలు	15—50	11—00
1 నెల	5—25	3—75

మేనేజరు, ఆంధ్రపత్రిక.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

ఆంధ్ర సచిత్ర వార పత్రిక
ప్రతి శుక్ర వారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారం తప్పక చదువుచున్నారా ?

Regd. H. NO. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 196

విజయవాడ, శనివారం 19—10—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు

తాత్కాలిక సిబ్బంది ఉద్యోగాల క్రమబద్ధీకరణ: మంత్రివర్గం నిర్ణయం

48 వేల మందికి జారీ చేసిన నోటీసులు ఉపసంహరణ

సమ్మెలో పాల్గొన్నవారి వెనుకటి సర్వీసుకు భంగం: 5 ఏళ్లు సవ్యంగా ప్రవర్తిస్తే పునరుద్ధరణ

లోగడ బర్తరఫ్ అయినవారు ప్రభుత్వానికి విన్నవించుకొనే అవకాశం కల్పించాలని నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18:

సెప్టెంబర్ 19 వ తేదీ సమ్మెలో పాల్గొన్న దాదాపు 48 వేల మంది తాత్కాలికోద్యోగుల విషయంలో జారీచేసిన సర్వీసు రద్దు నోటీసులను ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రివర్గం నేడిక్కడ నిర్ణయించినట్లు తెలియవచ్చింది.

అయితే సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు వారు తాత్కాలిక ఉద్యోగులు అయినా, శాశ్వతోద్యోగులు అయినా తమ పాత సర్వీసులను కోల్పోగలరని మంత్రివర్గం తీర్మానించింది.

ఉద్యోగుల ప్రవర్తనను అయిదు సంవత్సరాలపాటు గమనించిన అనంతరం ప్రవర్తన బాగున్నట్లయితే ఇప్పుడు సర్వీసులో వచ్చిన అంతరాయాన్ని లెంగించి పాత సర్వీసును కూడా లెక్కలోకి తీసుకోవచ్చునని తెలిసింది.

వెల రోజులు జీతం ఇచ్చి ఇదివరకే బర్తరఫ్ చేసిన తాత్కాలిక ఉద్యోగుల విషయంలో, ప్రభుత్వం దగ్గరకు రాయబారం వెళ్లి తిరిగి ఉద్యోగాలలో నియామకాన్ని కోరేందుకు అవకాశం ఇవ్వాలని మంత్రి వర్గం నిశ్చయించింది.

అరెస్టయిన వ్యక్తుల విషయంలో న్యాయస్థానాల నివారణ ఫలితాలు తేలేవరకు ఎలాంటి చర్య తీసుకోరాదని మంత్రివర్గం సభ్యులు ఏకాభిప్రాయానికి వచ్చారు.

పాత సర్వీసుల ప్రయోజనాలను కోల్పోయే తాత్కాలిక, శాశ్వతోద్యోగులకు గృహ భత్యం, వైద్య ఖర్చులు మొదలైన ప్రత్యేక భత్యాలను లేకుండా చేయారాదని మంత్రివర్గం అభిప్రాయపడింది.

సర్వీసునుంచి వేరుగా బర్తరఫ్ చేయబడినవారి సంఖ్య 4000 ఉంటుందని, సస్పెండ్ అయినవారి సంఖ్య 7000 ఉంటుందని, అరెస్టయినవారి సంఖ్య 8000 ఉంటుందని తెలిసింది.

ప్రభుత్వం చాలా దయతో కూడిన వైఖరి అవలంబించాలని డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు, డాక్టర్ కరణ్‌సింగ్, శ్రీ రినేష్‌సింగ్, శ్రీ కె.కె. షాలతోసహా పలువురు మంత్రులు అభ్యర్థించినట్లు తెలిసింది.

అయితే మంత్రివర్గం చర్చ అనంతరం, క్రమశిక్షణ దృష్ట్యా సమ్మె చేసిన ఉద్యోగులపై చర్య అవసరమని అభిప్రాయపడ్డారు.

ఆస్ట్రేలియా చే 70 వేల టన్నుల గోధుమ విరాళం

న్యూఢిల్లీ, అక్టోబరు 18 : భారత దేశానికి ఆస్ట్రేలియా 70 వేల టన్నుల గోధుమను, విరాళంగా యిస్తోంది. ఈ గోధుమ విలువ మూడుకోట్ల రూపాయలు. ఈ గోధుమను నేడే నౌకలోనికి ఎక్కిస్తారు. పీటీవల్ల వచ్చే సొమ్మును భారతదేశంలోని అభివృద్ధి ప్రాజెక్టులకు వినియోగిస్తారు.

ఈ బహుమతికి సంబంధించిన పత్రాలను ఇక్కడి ఆస్ట్రేలియా హైకమిషనర్ సర్ థిక్టర్ టాంగే, ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్ పరస్పరం అందజేసుకున్నారు

1965 నుంచి ఆస్ట్రేలియా ఇంతవరకు పాతుకుమార్లు గోధుమను యీవిధంగా యిచ్చింది.పీటిమొత్తంవిలువరు.29.5కోట్లు

కోటియా గ్రామాల శిస్తు వసూలులో ఒరిస్సా వైఫల్యం

బెదరింపులకు లొంగని గ్రామోద్యోగులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18 : కోటియా గ్రామాలనుంచి శిస్తు వసూలు చేయడానికి ఒరిస్సా ప్రభుత్వోద్యోగులు జబర్దస్తీ చేసిన నిష్ప్రయోజనమైందని ఇక్కడకు చేరిన అధికారిక సమాచారాన్ననుసరించి తెలుస్తున్నది

వివాదగ్రస్తమైన తొమ్మిది గ్రామాలలో ఒకటైన బుర్నగూడు గ్రామంలో ఒరిస్సాకు చెందిన బి.డి.ఒ. సమావేశం ఏర్పాటు చేశారు ఆంధ్రప్రభుత్వానికి చెల్లించవలసిన రూ 55 అకు మారుగా తమ ప్రభుత్వానికి అయిదు రూపాయలు చెల్లించవలసిందిగా కోరారు తొమ్మిదిమంది గ్రామ ముఖ్యులు మరి నూరుమంది ఈ సమావేశానికి హాజరయినారు ఒరిస్సా ప్రభుత్వానికి శిస్తు చెల్లించడానికి వారు నిరాకరించారు. రూ 55 ఆంధ్రప్రభుత్వానికి చెల్లించనున్నారు.

విపరీత పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అధికారి బెదరించారు కూడా. బహుమతులు ఇస్తామని ఆశ చూపారుకూడా.

కొందరు పోలీసు అధికారులు కూడా బి. డి. వో. తో వెళ్లినట్టు పీ. టీ. ఐ. విలేఖరి పేర్కొంటున్నారు.

హిందూ పత్రిక లాకౌట్ తొలగింపు

మద్రాసు, అక్టోబరు 18: తమ పత్రికలో విధించిన లాక్‌ట్‌ను అక్టోబరు 23వ తేదీ నుండి తొలగించాలని మద్రాసు నుండి వెలువడే ఆంగ్ల దినపత్రిక "హిందూ" నిర్వాహక వర్గం వారు నిర్ణయించారు.

భారత్ నిర్మిస్తున్న తొలి యుద్ధ నౌక

న్యూఢిల్లీ, అక్టోబరు 18 : నౌకా బలం కోసం మజగావ్ నౌకా నిర్మాణ కేంద్రంలో నిర్మిస్తున్న మొదటి యుద్ధ నౌక (ఫ్రిగేట్) చట్రం పూర్తి చేసేందుకు 500 మందికి పైగా సిబ్బంది నిపుణులు, కార్మికులు— ఎనిమిదేసి గంటలు చొప్పున రోజుకు రెండు షిఫ్టులలో పని చేస్తున్నారు. ఈ నౌకను ప్రధాన మంత్రి అక్టోబరు 23 వ తేదీన జలప్రవేశోత్సవం జరుపుతారు.

కెనడాకు సంజీవరెడ్డి పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : కెనడా ప్రజాప్రతినిధుల సభ సభాపతి అహ్వానంపై లోక్ సభాపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేటి ఉదయం కెనడాకు బయలుదేరి వెళ్లారు.

నవంబర్ మొదటి తేదీన బహామాస్‌లో జరిగే కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశాలకు భారత పార్లమెంటు ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తారు.

ఆ ప్రతినిధివర్గంలో ఆంధ్రప్రదేశ్ సభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి కూడా పాల్గొంటారు.

విశాఖపట్నం మార్కెట్టు కమిటి

ప్రకటన

ROC NO 953 68 SO Dated 15-10-68

విశాఖపట్నం జిల్లాలో బెల్లము, వేరుశనగ నార, ఉల్లిపాయలు, ఎండుమిరప కాయలు మరియు నువ్వులు కొనుగోలు లేక అమ్మకము చేయు వ్యాపారస్తులకు వాటిని ఎగుమతిచేయు లారీడ్రైవర్లకు లారీబోకరు ఆఫీసు యజమానులకు ముఖ్యగమనిక:—

విశాఖపట్నం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు పై సదరహరించిన వంటల కొనుగోలు అమ్మకమును ఆంధ్రప్రదేశ్ వాణిజ్యసంబంధ చట్టం 1933 ప్రకారము క్రమబద్ధము చేసియున్నారు. గనుక పై వంటలను విశాఖపట్నం జిల్లాలో కొనుగోలుగాని, అమ్మకముగాని చేయువారు సదరు చట్టం, రూల్సు, మార్కెట్టు కమిటీ బైలా దగుసరించి మార్కెట్టు కమిటీ అధికారులకు లైసెన్సుఫీజు చెల్లించి బిల్లాకలెక్టరుగారి లైసెన్సు పొందవలయును.

మరియు పై వంటలను ఒకచోటినుండి మరియొకచోటుకు రవాణా చేయునప్పుడు మార్కెట్టుఫీజు చెల్లించనిదే జిల్లానుండి ఇతర ప్రాంతములకు ఎగుమతి చేయరాదు. పై విధముగా మార్కెట్టుఫీజు చెల్లించిన సరుకు మాత్రమే ఎగుమతి చేయవలెను. ఇందుకు భిన్నముగ ప్రవర్తించిన వ్యాపారస్తులు సదరు చట్టప్రకారము రూ. 500/—లు వరకు జరిమానాకు బాధ్యులు కాగలరు. మరియు భిన్నముగా ప్రవర్తించిన లారీడ్రైవర్లు లేక ఇతరులు రూ. 200/—లు వరకు జరిమానాకు బాధ్యులు కాగలరని ఇందు మూలమున తెలియజేయబడినది.

(సం.) ఆర్. శామ్యుల ఎడ్వినీ
సెక్రటరీ,
విశాఖపట్నం మార్కెట్ కమిటీ,
అనకాపల్లి.

పీ. ఎస్. శివరామ్.
కలెక్టర్ అండ్ ఎక్స్‌ఆఫీషియో—చైర్మన్,
విశాఖపట్నం మార్కెట్ కమిటీ,
అనకాపల్లి.

ముగ్గురు భద్రతా అధికారులకల్పివేత

నాగవిద్రోహుల దురంతం

కోహిమా, అక్టోబర్ 18 : సెప్టెంబరు మొదటి వారం నుంచి కనిపించకుండా పోయినట్లు చెప్పబడుతున్న ముగ్గురు భారత భద్రతా దళ అధికారులను అజ్ఞాత నాగాలు తుపాకులతో కాల్చి చంపివేసినట్లు యిప్పుడు తెలియవచ్చింది.

ఈ అధికారులు ఎత్తుకు పోబడ్డారని సైన్యం చేసిన ఫిర్యాదు కారణంగా దర్యాప్తు ప్రారంభించిన శాంతి పరిశీలక బృందం కన్వీనర్ డాక్టర్ ఎం. ఆరామ్‌కు అజ్ఞాత నాగాలు పంపిన సర్వమానంలో పై విషయం తెలియజేయబడింది.

ఈ అధికారులు ముగ్గురు చఖాసాంగ్ ప్రాంతంలోని తమ సైనిక శిబిరాల సమీపాన కనిపించారని, తమ సైనికులు సవాలు చేయగా వారు పారిపోప్రయత్నించారనీ, అప్పుడు సైనిక శిబిరంలోని వారు జరిపిన కాల్పులకు ముగ్గురూ హతమైనారని అజ్ఞాత నాగాల సర్వమానం వివరించింది.

ఈ అధికారులతో ఒకరు కెప్టెన్, మిగతా యిద్దరు జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్లు.

(యు. ఎన్. ఐ)



విశాఖలో ఫ్లోటింగ్ క్రేనుల కర్మాగారం

త్వరలో ఏర్పాటు: పరిశ్రమల డైరెక్టర్ వెల్లడి: జింక్ శుద్ధి ఫ్యాక్టరీకి కూడా అవకాశం

(వ్యక్తిగత విలేఖరి) విశాఖపట్నం, అక్టోబరు 18:

విశాఖపట్నంలో ఫ్లోటింగ్ క్రేనుల ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో మామూలుగా జరుగవలసిన లాంఛనాలు పూర్తి అయినాయని ఒక కోటి రూపాయలు విలువచేసే ప్లాంటును త్వరలో నెలకొల్పగలరని పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ అబిద్ హుస్సేన్ పేర్కొన్నారు.

శ్రీకాకుళంలో నూలుమిల్లుల పునర్నిర్మాణం కేంద్ర పునరావాసశాఖ దృష్టిలో ఉందని పరిశ్రమల డైరెక్టర్ శ్రీ అబిద్ హుస్సేన్ ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. అచిరకాలంలోనే నూలుమిల్లుల పునర్నిర్మాణం పూర్తికాగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

మిల్లుల పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాలను చర్చించడానికి కలుసుకోవలసిందిగా పార్లమెంటు సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావును శ్రీ మహాబాయిషా కోరారు.

పోలెండ్‌వారి సహకారంతో విశాఖపట్నంలో జింక్‌శుద్ధి కర్మాగారం ఏర్పాటును చతుర్థ ప్రణాళికలో చేరుస్తారని శ్రీ అబిద్ హుస్సేన్ అన్నారు.

శ్రీలంకనుంచి వచ్చే శరణార్థులకు పునరావాసంకోసం నూలుమిల్లుల పునర్నిర్మాణాన్ని కలిపేటట్టు శ్రీ బి. ఆర్. కె. శాస్త్రి కోరారు.

పరిశ్రమలకు నీటినివ్వలేని పెరుగుపడుదానికి మహేంద్రగడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టు పరిశీలనకు తమశాఖ రెండులక్షలు చెల్లించిందని ఆయన అన్నారు.

రేవాడ రిజర్వాయర్ పథకం కూడా పరిశీలనలో గలదన్నారు. కొత్త పరిశ్రమలకు నీరులేదన్నది సరియైనది కాదన్నారు. కావలసినంతనీరు ఉంది అని ఆయన అన్నారు.

విశాఖపట్నంలో రెండవ ఎరువుల కర్మాగారం నెలకొల్పుతారని యీ విషయంలో ముఖ్యమంత్రి యిచ్చిన హామీని ఆయన శ్రీ హుస్సేన్ ప్రస్తావించారు.

కొత్తపరిశ్రమలు నెలకొల్పడానికి డైరెక్టరుగా పదవీబాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి శ్రీ అబిద్ హుస్సేన్ బాగా ప్రోత్సహిస్తున్నారు.

—:o:—

సర్వే ల్యాండ్ రికార్డుల సిబ్బంది

అక్టోబర్ 24 నుంచి నిరసన వారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 18: తాము ప్రభుత్వానికి సమర్పించిన తొమ్మిది కోర్కెలు అంగీకరించకపోతే అక్టోబర్ 24 నుంచి ఒక వారం అనుమతి వారంగా జరుపవలసామని సర్వేలాండ్ రికార్డుల నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘంవారు ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి పంపారు.

అనుమతి వారంలో యీ శాఖ తాలూకు నాలుగు వేలమంది ఉద్యోగులు తమ తొమ్మిది కోర్కెలను అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాస్తారు. 460 మంది తీసివేసిన ఎస్. జి. ఓ.లను తిరిగి పనిలో చేర్చుకోవాలని, రద్దుపరచిన 487 ఉద్యోగాలను పునరుద్ధరించాలని, తెలంగాణా ఆంధ్ర దృష్టి లేకుండా సర్వీసునుబట్టి తక్కువ కాలం ఉద్యోగంలో ఉన్నవారిని మాత్రమే తీసేప్పుడు తగ్గించాలని అందులో ప్రధానమైన కోర్కెలు. ఈ కోర్కెలను వెల్లడించాక అక్టోబర్ 4న రాజధానిలోను, రాష్ట్రమంతటా సభలు జరిపారు. తీర్మానాలుచేసి ప్రభుత్వానికి పంపారు. 58 నుంచి పెంచిన జీతాల బకాయిలను చెల్లించాలని కోరారు.

—:o:—

అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్

హైదరాబాద్, అక్టోబర్ 18: చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ సి. నరసింహారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా శ్రీ హనుమాన్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అని రాజధానికి అందిన వార్తల వల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు 200 అమెరికా టాంకులు

ఇతరదేశాలద్వారా సప్లయికి యత్నం

వాషింగ్టన్, అక్టోబర్ 18 : 200 అమెరికా పాటన్ టాంకులను విదేశాలలో కొనుక్కొనడానికి పాకిస్తాన్‌కు సహాయం చేయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్లు నేడు 'వాషింగ్టన్ పోస్ట్' పత్రిక వెల్లడించింది.

భారత, పాకిస్తాన్‌ల మధ్య 1965 ఆగస్టులో యుద్ధం వచ్చినప్పుడు యీ ఉభయ దేశాలకు నేరుగా ఆయుధ సహాయం చేయరాదని అమెరికా నిశ్చయించింది.

అమెరికా టాంకులను ఇతర దేశాలచే పాకిస్తాన్‌కు అమ్మేటట్లు చూడాలని పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి కోరుతున్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి అర్షద్ హుస్సేన్ గత వారం యిక్కడికి వచ్చినప్పుడు యీ విషయాన్ని గురించి ఆయన అమెరికా విదేశాంగ శాఖ సహాయ మంత్రి విలియం డికాన్ కాబెట్‌బాత్‌తో మాట్లాడారు.

ఈ పత్రిక వార్తపై అమెరికా విదేశాంగ శాఖ వెంటనే వ్యాఖ్యానం ఏమీ చేయలేదు.

రష్యా నుంచి టాంకులను భారత దేశం సంపాదిస్తోంది కాబట్టి ఆ మేరకు పాకిస్తాన్‌కు బలాన్ని చేకూర్చడం అమెరికా నిధియని వాషింగ్టన్ భావించినట్లు తెలుస్తోందని యీ పత్రిక పేర్కొంది. అమెరికా సహాయం చేయకపోతే చైనా గాని, రష్యాగాని సహాయంచేయగలవని కరాచీలోని అమెరికా రాయబారి వాదించాడట.

పాకిస్తాన్‌కు అమెరికన్ పాటన్ టాంకులను ఇటలీ అమ్మడానికి అమెరికా ఈ ఏడాది ప్రారంభంలో ఎలాంటి అభ్యంతరాన్ని చెప్పలేదు కాని యీ టాంకులు గల ఇటలీ, బెల్జియం, ఇరాన్, స్పెయిన్ జర్మనీలు అనేక కారణాలపై పాకిస్తాన్‌తో యీ దేశం సదపడానికి అంగీకరించలేదు.

మంగోలియాలో 150 వేల రష్యా సేన

చైనాకు వ్యతిరేకంగా మోహరింపు: ఇతర వార్సాదేశాలుకూడా సేనలంపంపేసూచన

బెర్లిన్, అక్టోబర్ 18:

మ్యూనిస్టు చైనానుంచి దాడి సంభవించే ప్రమాదం కలదని భావించి మరిం జాగ్రత్తలకోసం సోవియెట్ యూనియన్ సుమారు 150 వేల సైన్యాన్ని అవుటర్ మంగోలియాకు తరలించినదని తూర్పు బెర్లిన్‌కు అందిన వార్తలద్వారా తెలియవచ్చింది.

అవుటర్ మంగోలియాలో తనతోపాటు సైనిక దళాలను వుంచడానికి వీలుగా సైనిక ఒప్పందాలు కుదుర్చుకోవలసిందిగా ఇతర వార్సా రాజ్యాలకు రష్యా పిలుపు యిచ్చినట్లు కూడా తెలుస్తున్నది.

ఇప్పటికే తూర్పు జర్మని మంగోలియాతో సేనల తరలింపు ఒప్పందం కుదుర్చుకున్నదని, 250 మంది అవుటర్ మంగోలియా అధికారులు ఆధునిక యుద్ధ తంత్రంలో శిక్షణ పొందడానికి త్వరలో తూర్పు జర్మనీకి రాగలరని పేర్కొనబడింది. ఇదిగాక పెక్కు మంది తూర్పు జర్మనీ యుద్ధ నిపుణులు అవుటర్ మంగోలియాకు వెళ్లి అక్కడి మంగోలియన్ సైన్యాలకు శిక్షణ ఇస్తారట.

ఇతాంట ఒప్పందాలు కుదుర్చుకోవలసి పోలెండ్, హంగరీ, బల్గేరియాలు కూడా ప్రయత్నిస్తున్నాయి.

సోవియెట్ దళాలు అవుటర్ మంగోలియాకు పెద్ద యెత్తున తరలించడాన్ని శుభసూచకంగా తూర్పు ఐరోపా కమ్యూనిస్టు దేశాల్ల పరిశీలకులు వ్యాఖ్యానించారు. చైనాలో అడుగుపెట్ట గలిగేందుకు వీలుగా రష్యన్లు అవుటర్ మంగోలియాను దాదాపు ఆక్రమిత దేశంగా మార్చి వేశారని వీరు అన్నారు.

కమ్యూనిస్టు చైనా కూడా మంగోలియా పరిపాలనలో పెద్ద యెత్తున సైనిక దళాలను వుంచినట్లు సమాచారం చేరింది.

7 నరోజు కృష్ణా పుష్కర స్నానం

8 లక్షల మంది అని అధికార్ల అంచనా

విజయవాడ, అక్టోబర్ 18 : కృష్ణా పుష్కరపు ఏడవ రోజు యీ రోజు స్నానాల రేవులు బాగా రద్దీగా ఉన్నా నిన్నటితో పోలిస్తే బాగా తక్కువే అని చెప్పాలి. అర్ధరాత్రి 2 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట దాకా స్నానాలు సాగుతూనే ఉన్నాయి. అయిదారుగురు బస్సులు ఇట్లుగా ఏడతెరిపి లేకుండా పోతూ స్నానాలు చేస్తూనే ఉన్నారు. అధికారుల అంచనా ప్రకారం యీ రోజు 8 లక్షల మంది యీ మూడు రేవులలోను చేశారు. పుష్కరం రేవులో 5 లక్షలు, దుర్గారేవులో 2 లక్షల 25 వేల మంది, కృష్ణలంక బంగారారేవులో 75 వేల మంది స్నానాలు చేశారని అధికారులు అంచనా వేశారు. 27 మంది తప్పిపోయిన పిల్లలను పోలీసు అధికారులు వారి తల్లిదండ్రులకు చేర్చారు.

ఈ స్నానాల కోసం విజయవాడ పట్టణానికి రైళ్లు, ఆర్.టి.సి. బస్సులలోనే కాక టూరిస్టు బస్సులు, టాక్సీలు, ప్రయివేటు కార్లలో తండోప తండాలుగా వస్తున్నారు. అంతేకాక విజయవాడ పట్టణానికి చుట్టు ప్రక్కల 6 మైళ్ల లోపు గ్రామాల నుండి సిటీ బస్సులలో వచ్చి స్నానాలు చేస్తున్నారు. సిటీ బస్సులలో రద్దీ విపరీతంగా ఉంది. ఆర్. టి. సి. అధికారులు కూడా 10 సిటీ బస్సులు నడుపుతున్నారు. అయినా సిటీ బస్సులలో రద్దీ మాత్రం తగ్గటంలేదు. విపరీతమైన కవర్‌లోడింగ్ కనిపి

(మిగతా 3 వ పేజీలో)

★ గమనిక ★

ఈనెల 20 వ తేదీ ఆదివారం సంచిక పాటు వెలువడే సారస్వతానుబంధం 21 వ తేదీ సోమవారం నాడు దీపావళిసంచికగా ఎప్పటివలెనే వెలువడుతుంది.

మేనేజరు
ఆంధ్రపత్రిక.

ఎందుకమ్మా బిడియము?
ఎందుకో ఆనందము?
అంటూ మీ అభిమానతార
వాణిశ్రీని ప్రశ్నిస్తుంది, వేరొక
వాణిశ్రీ.....
ఆరెండవ వాణిశ్రీ ఎవరో తెలుసుకోవాలంటే
థ్రిల్లింగ్ మరి కొమెడీ చిత్రం
కలసిన మనసులు
చూడండి...

[illegible]

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు
మెకానికల్ సర్కిల్.
శ్రీశైలం ప్రాజెక్టు
నవరణ నోటీసు

నెం. TP/ 43/68 టెండరు నోటీసు కు ఈ క్రింది సవరణలు చేయడమైనది.
1. పనిపేరు : 'సున్నము ఆఫ్ బల్క్‌సిమెంటు మరియు బస్తాల సిమెంటు' అను పనిని "సిమెంటు ఫ్యాక్టరీ మండి శ్రీశైలం డాము వద్దకు బల్క్ సిమెంటును మరియు బస్తాల సిమెంట్ రవాణా చేయుట" అనిసవరించుకోవలెను.
2. టెండర్లు అందుకొనుటకు నిర్ణయింపబడిన ఆఖరు తేది 19—11—1968 వరకు పొడిగింపబడినది.
3 టెండరు షెడ్యూళ్ళు 19—10—68 తేది నుండి 19—11—68 మ. 1 గంట వరకు జారీ చేయబడును.

ఎన్. జి. మాధవన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు డి, మెకానికల్‌సర్కిల్,
శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ.

భారత ప్రభుత్వము
ఫరాకా బ్యారేజి ప్రాజెక్టు

ఫరాకా బ్యారేజికి కుడివైపున గైడ్‌బండ్ నిర్మించుటకు నివేశైన మరియు నేర్పరులైన కంట్రాక్టర్ల నుండి ఇండియా మైనింగ్ టెంటు తరపున, సూపరింటెండింగ్ ఇంజనీరు, డిజైన్ సర్కిల్, ఫరాకా బ్యారేజి ప్రాజెక్ట్, పి. ఒ. ఫరాకా బ్యారేజి. మూర్షిదాబాద్ జిల్లా (పశ్చిమ బెంగాల్) వారిచే సీల్డు టెండర్లు 30—10—1968 తేదీ మ. 2—30 గంటల వరకు దాఖలు చేయ కోరబడుచున్నవి ఎస్టిమేటు ఖరీదు రు.34.425 లక్షలు అన్ని పనులు పూర్తి చేయుటకు నిర్ణయింపబడిన గడువుకాలం 7 నెలలు. టెండర్లు 30—10—68 తేదీన సా. 3 గంటలకు తెరవబడును. ఈ డబ్బును, ప్రెజరీ చెలామణి లేక బ్యాంక్ డ్రాఫ్టుగా టెండరుతో జతపర్చి పంపవలెను. పెట్టె ఒకటికి రు. 100/— వంతున రోజుకు ఉ. 11 గంటల నుండి సా. 3 గంటల వరకు పని దినములలో యేర్పాటైనవి 24—10—68 వరకు, చెల్లించి, (ఎ) ఇన్‌కంటాక్సు అండ్ సేల్సుటాక్సు చెల్లించిన సర్టిఫికేటు (బి) లోగడ చేసిన పనులు మరియు యిప్పుడు చేయుచున్న పనుల స్టేటుమెంటు (సి) టెండరు దారువద్ద గల పరికరముల పట్టీ, దాఖలుపర్చి, టెండరు ఫారము, స్పెసిఫికేషనులు, కంట్రాక్టు షరతులు డ్రాయింగుల, వగైరాలను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తిక్కిన్ నెం 2, ఫరాకా బ్యారేజి ప్రాజెక్టు వారి నుండి పొందవచ్చును.

davp 580 (38)/68

సమ్మెచేసిన ఉద్యోగుల సమస్య సానుభూతితో పరిశీలన

ప్రధాని హామీ: పగతీర్చుకోవాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదనిసిబ్బందినాయకులకు వివరణ

న్యూఢిల్లీ అక్టోబర్ 18:

సెప్టెంబరు 19వ తేదీన సమ్మెలో పాల్గొన్న వారిని శిక్షించే విషయంలో ప్రభుత్వం ప్రతిష్ఠకోసం ప్రాకులాడిబోదనీ, పగతీర్చుకునే వైఖరినీ అవలంబించబోదనీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి నాయకులకు హామీ యిచ్చారు.

ఉద్యోగుల నాయకులు నిన్న ప్రధానిదగ్గరకు రాయబారం వెళ్లారు.

నేడు సమావేశమవుతున్న కేంద్రమంత్రి వర్గం ఈ సమస్యవిషయంలో దయతో, సానుభూతితో కూడిన వైఖరిని అవలంబించగలదని కూడా ప్రధాని వారికి చెప్పారు.

"హింసకు గురిచెయ్యాలన్న ఉద్దేశం ఏ మాత్రం లేదు. కాని ప్రభుత్వోద్యోగులు ప్రభుత్వానికి విధేయులై వుండాలి. కొన్ని ప్రాంతాలలో క్రమశిక్షణారాహిత్యం నిరంతరాయంగా వుంటోంది." అని ప్రధాని అన్నారు.

ప్రభుత్వోద్యోగుల కోర్కెలు అర్థం చేసుకోదగినవి అయినప్పటికీ, ప్రస్తుత జాతీయ వేతన వ్యవస్థను చూసినట్లయితే యితరుల కంటే వారి వేతనాలు ఖచ్చితంగా పెరుగు అని ఆమె అన్నారు.

దేశం ఈ వాడు తీవ్రమైన ఆర్థికక్లిష్టతకు లోనై వున్నదని, ఏ సమస్యనైనా జాతీయ ప్రయోజనాలన్నింటినీదృష్టిలోవుంచుకొని పరిశీలించవలసి ఉన్నదని ఆమె చెప్పారు.

అవసరాల ప్రాతిపదికగా వేతనం సమస్య రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించరాదని ఆమె అన్నారు. సమ్మె జరపడం అనేదే యిక్కడ సమస్య కాదనీ, పనిపట్ల ఉద్యోగుల వైఖరి కూడా యిందులో యిమిడి వున్నదని మంత్రివర్గం మొత్తం సమస్యను సమగ్రంగా పరిశీలన జరపగలదని ఆమె తెలిపారు.

తాత్కాలిక ఉద్యోగులకు జారీ చేయబడిన సర్వీసు రద్దు నోటీసులను ఉపసంహరించాలన్న కోర్కెను గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, ఈ అంశాన్ని వేరుగా పరిశీలించజాలమన్నారు. ఈ నోటీసుంగడువు ఒకటి, రెండు రోజులలో ముగుస్తుంది.

ప్రధాని దగ్గరకు వెళ్ళిన ప్రతినిధివర్గంలో కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎం. జోషి, శ్రీయురులు ఎస్. ఎం. బెనర్జీ, పీటర్ ఆల్వారిస్, బి. కె. నాగ్ చౌధురి, ఎన్. కె. వ్యాస్ ప్రియగుప్తా, డి.ఎన్. జ్ఞానయ్య వున్నారు.

ఉద్యోగుల ప్రధానమైన కోర్కెలను విపరిస్తూ ప్రతినిధివర్గం ప్రధానికి ఒక మెమొరాండాన్ని సమర్పించింది. న్యాయస్థానాలలో వున్న పోలీసు కేసులను ఉపసంహరించాలని, సంఘాల గుర్తింపును పునరుద్ధరించాలని, పోలీసు కాల్పులపై న్యాయదర్యాప్తుకు ఉత్తరువు చేయాలని, అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్స్‌ను ఉపసంహరించాలని వారు కోరారు.

ఉద్యోగుల కోర్కెలను ఆమోదించాలని లేదా మధ్యవర్తిత్వానికి నివేదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం నిర్ణయం లేని దరిమిలా కేంద్ర ప్రభుత్వోద్యోగులలో ముఖ్యంగా హింసకు గురిఅయినవారిలో ఉద్రిక్తత, నిరాశ అధికంగా వున్నదన్నారు. ఉద్యోగుల నాయకులు అనంతరం ప్రధాని జస్టిస్ బయట నేనివున్న వందలాది సందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రధాని మనుగడకంగా సానుభూతిని చూపారు. కాని ఎలాంటి వాగ్దానమూ చేయలేదన్నారు.

బొంబాయిలో ఉద్రేకం

బొంబాయి నగరంలోని వేలాదిమంది కేంద్రప్రభుత్వోద్యోగులు శిక్షా చర్యల ఉప సంహరణను కోరుతూ నిన్న పాయంకాలం బహిరంగ సభలు జరిపారు.

ఆత్మాహుతికి గుంటూరు ఉద్యోగుల సంసిద్ధత

హైదరాబాద్, అక్టోబరు 18 :

అక్టోబరు 19వ తేదీకి కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు అనుకూలమైన నిర్ణయం చేయకపోతే ఆత్మాహుతి చేసుకోవగలమని గుంటూరుకు చెందిన ముగ్గురు కేంద్ర ఉద్యోగులు హెచ్చరించినట్లు సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి నిన్న వెల్లడించారు. కేంద్ర ఉద్యోగులు ముఖ్యమంత్రి భవనం సమీపంలో జరిపిన పెద్ద బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ పై విషయం చెప్పారు. బహిరంగసభ అనంతరం ఉద్యోగులు ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రం సమర్పించారు.

పన్నెండు మంది ఉద్యోగులు నిన్న హామీ ఇచ్చారు.

సింగపూర్‌లో ఇండొనీషియన్ మెరైన్ ఉరితీత

సింగపూర్, అక్టోబర్ 18 : సింగపూరులో నిన్న ఉదయం ఇద్దరు మెరైన్ సైనికులను ఉరితీసినందుకు ప్రతీకారంగా జకార్తాలోని సింగపూరు రాయబారిని పంపివేయాలనియిగ్గురు ఇండోనీసియన్ మెరైన్‌లు నిన్న జకార్తాలోని సింగపూరు రాయబార కార్యాలయానికి వెళ్లారు.

సింగపూరులో ఉరితీయబడిన ఇండోనీషియన్ మెరైన్‌లకు నిన్న ఇండోనీషియాలో అత్యుత్తమ మరణానంతర గౌరవ పతాకం ప్రదానం చేశారు.

పై ఉరితీతలను ఏ విధంగానైనా అవు చేయాలని ఇండోనీషియా పత్రికలు ప్రభుత్వాలు చేసినట్లు, విదేశాంగమంత్రి శ్రీ మాలిక్ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు. సింగపూరుతో సత్సంబంధాలు నెలకొల్పుకొనటానికే ఇండోనీషియా కృషి చేయగలదని ఆయన అన్నారు. (యు.ఎన్.ఐ.)

మూడవ రోజునకూడా నిరాహారదీక్ష కొనసాగించారు. మరో రెండు రోజులు ఈ దీక్ష కొనసాగించాలని వారు నిర్ణయించారు.

ఉద్యోగుల ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రం స్వీకరించిన అనంతరము ముఖ్యమంత్రి ఉద్యోగులవద్దకు వెళ్లి, తమ ప్రధానితో మాట్లాడి, వారిపట్ల ఉదార వైఖరి అవలంబించవలసిందిగా కోరగలమని హామీ ఇచ్చారు.

కాశ్మీర్ ప్రజలస్వయం నిర్ణయం అధికార సాధనకుసత్యాగ్రహం జరుపబోము: షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్, అక్టోబరు 18

కాశ్మీర్ ప్రజల స్వయంనిర్ణయాధికారం హక్కును సాధించేందుకు హింసాపూరితమైన ఆందోళనను గాని, సత్యాగ్రహాన్ని గాని ప్రారంభించే ప్రశ్నే లేదని షేక్ అబ్దుల్లా నిన్న ప్రకటించారు.

జమ్మూ— కాశ్మీర్ రాష్ట్ర ప్రజా సదస్సు ముగింపు సమావేశంలో షేక్‌అబ్దుల్లా ప్రసంగిస్తూ, తాము ప్రతిపాదించిన పరిష్కార దృక్పథాన్ని భారతదేశం ఆమోదించక పోయినట్లయితే తమ పోరాటంపై పోరాటం ఎలా జరుపగలమని ఆయన ప్రశ్నించారు.

రాష్ట్రప్రజలు సంఘటితమై ఈ శోచనీయమైన పరిస్థితికి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించినట్లయితే పోరాటం జరుపవలసిన అవసరమే వుండదని ఆయన అన్నారు. ఎందుచేతనంటే భారత్, పాకిస్తాన్‌లు మిగతా ప్రపంచం కూడా ఆ పరిష్కారాన్ని ఆమోదించవంసి వుంటుందని ఆయన అన్నారు.

రాష్ట్రం విచ్ఛిన్నం కావడానికి అనుమతించే ప్రశ్నే లేదని సదస్సు తీర్మానించినదని ఆయన చెప్పారు.

అందుచేత ముస్లింలంకే కాకుండా, ముస్లిమేతరులకు కూడా ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సాధించాలని, కాశ్మీర్‌లోయకే కాకుండా జమ్మూ, లడక్, గిల్గిట్, అజాద్ కాశ్మీర్‌లకు కూడా సంబంధించినదిగా యిది వుండాలని ఆయన తెలిపారు.

తమ భవిష్యత్తును నిర్ణయించుకొనే హక్కు రాష్ట్రప్రజలకు మాత్రమే వున్నదనే విషయాన్ని వివిధ ప్రతినిధులు అంగీకరించారన్నారు. ఇంతవరకు ప్రజలు ఒక పరిష్కారమార్గం కోసం వెబ్బలు చేతులేవు చూస్తున్నారని, యిప్పుడు చొరవ తమదంటే వస్తుందని, తమ సొంత పరిష్కారమార్గాన్ని తామే రూపొందించుకోగలమని రాష్ట్ర ప్రజలు ప్రపంచానికి ఎలుగెత్తి చాటారని ఆయన అన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, ఎలాంటి పరిష్కారాన్ని సాధించినా రాష్ట్ర ప్రజల ఇష్టం 1947 లో వున్న విధంగా వుండేటట్లు చూడాలన్నారు.

రాష్ట్ర శాసనసభలోని స్వతంత్ర సభ్యులు శ్రీ షమీఅహ్మద్‌షమీం రాష్ట్ర ప్రజలు పాక్ అనుకూలురూ కాదని, భారత్ అనుకూలురూ కాదని సదస్సు నిరూపించినదన్నారు.

జమ్మూ స్వయం పాలిత గోస్వామి కన్వీనర్ శ్రీ బలరాజ్ పూరీ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యం నలువైపులకు ఈ సదస్సు ఉత్తమ పైన సందేశమని అన్నారు.

తీర్మానం

కాశ్మీర్ సమస్యకు పరిష్కార మార్గాన్వేషణకు వచ్చే సమావేశంలోనైనా అయిదవ వేయాంబుల్‌తీర్మానాన్ని ఆమోదించడంలో ఆలస్యం జరిగిన సదస్సు నిన్న పరిశీలించి పైనది.

పరిష్కార మార్గం రాష్ట్రంలో అన్ని తరగతుల ప్రజలకు ఆమోదయోగ్యమైనదిగా వుండాలని తీర్మానంలో పునరుద్ఘాటించారు.

నేపాల్ భారత్‌ల మధ్య నిరాటంక వ్యాపారం

జకీర్ హుసేన్, మహేంద్రల సంయుక్త ప్రకటనపై లిమాయే విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : నేపాల్— భారతదేశాల మధ్య నిరాటంకమైన వాణిజ్యానికి సమ్మతిస్తూ భారత రాష్ట్రపతి, నేపాల్‌రాజు జారీచేసిన సంయుక్త ప్రకటనపట్ల సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే (ఎం.పి.) నేడు ఆశ్చర్యం వ్యక్తంచేస్తూ ఈ విషయంలో రాష్ట్రపతి సంప్రదింపులు సక్రమంగా వ్యవహరించలేదని పేర్కొన్నారు.

నేపాల్‌నుండి దొంగచాటుగా భారత్‌కు సరుకులు రవాణా అవటంచేత రోజుకు 8 లక్షల రూపాయల నష్టం వస్తున్నదనీ, అనేక కర్మాగారాలు మూతపడుతున్నాయనీ తెలిపారు. ఈ విషయమై తాము కేంద్ర వాణిజ్య మంత్రితోనూ, ప్రధానితోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు కూడా శ్రీ లిమాయే తెలిపారు.

వాణిజ్య సంబంధాలపై ఖచ్చితమైన నిర్ణయాలు గైకొనటానికి ఒక ప్రతినిధి వర్గాన్ని తాము నేపాల్ పంపుతున్నట్లు సెప్టెంబర్ 11వ తేదీన వ్రాసిన లేఖలో శ్రీ దినేష్‌సింగ్ తెలియజేసినట్లు శ్రీ లిమాయే పేర్కొన్నారు. అయితే ఈ ప్రతినిధి వర్గం పట్టీ చేతులతో తిరిగివచ్చింది

నేపాల్ భారతల మధ్య నిరాటంకమైన వాణిజ్యాన్ని అనుమతించే సమస్యపై తమ పార్టీ పేంటులో పెద్ద అలజడి లేవదీయగలమనికూడా శ్రీ లిమాయే పేర్కొన్నారు.

—:o:—

నౌకా వాణిజ్యంపై మాస్కోలో భారత మంత్రి చర్చలు

మాస్కో, అక్టోబరు 18: భారతీయ నౌకా వాణిజ్యశాఖామంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు నిన్న ఇక్కడ విదేశీ వాణిజ్యనౌకావాణిజ్యానికి సంబంధించిన సోవియట్ మంత్రులను, అధికారులను కలుసుకొన్నారు.

నౌకావాణిజ్యమంత్రి శ్రీ బకెయెవ్‌తోను, విదేశీ వాణిజ్యం ఉపమంత్రి శ్రీ ఎన్. ఎస్. స్మెల్యకోవ్‌లను ఆయన ఉభయ దేశాల ఆర్థిక సంబంధాలను పటిష్టం చేసుకొనే విషయాలను గురించి చర్చించినట్లు తెలుస్తోంది.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్

కోరమండల్ ఫర్టిలైజర్సువారి రసాయనిక ఎరువు

విజయవాడ, అక్టోబరు 18: 'కోరమండల్ ఫెర్టిలైజర్సు' వారు తయారు చేస్తున్న 'గ్రోమోర్‌అమోనియంఫాస్ఫేటు 28.28.0' ప్రదర్శనశాల గత సంవత్సరంలో నిర్వహించిన మూడు పారిశ్రామిక వ్యాపారాయిక ప్రదర్శనలలోను అనగా రాజమహేంద్రవరం, హైదరాబాద్, నిజామాబాద్ ప్రదర్శనలలో, ప్రథమ బహుమతి సాధించుకున్నది అనియిక్కడ పుష్కర పారిశ్రామికవ్యాపారాయిక ప్రదర్శనలో నెలకొల్పబడిన కోరమండల్ ఫెర్టిలైజర్సువారి స్టాల్ పరిచయం చేస్తూ కంపెనీ డిప్యూటీ మార్కెటింగ్ మేనేజరు శ్రీ అలీఖాన్ ప్రకటించారు.

నిన్న సాయంత్రం 'హోటల్ మనోరమ'లో పత్రికా ప్రతినిధులను కలుసుకొని శ్రీ అలీఖాన్ ప్రదర్శనంలోని తమ స్టాల్‌ను చూపించారు. "గ్రోమోర్" అమోనియం ఫాస్ఫేటు 28—28—0 ప్రయోజనాలను విశదపరిచే ఫిలిం ప్రదర్శనాన్ని చూపించారు.

విశాఖపట్టణంలో నెలకొల్పబడిన 50 కోట్ల టాపాయిం లూ ప్రాజెక్టు సంవత్సరానికి 2 లక్షల 40 వేల టన్నుల రసాయనిక ఎరువులు ఉత్పత్తి చేస్తుంది అని విశదం చేశారు. గత ఫిబ్రవరి నెలలోనే యీ ఫ్యాక్టరీ ఎరువుల ఉత్పత్తిప్రారంభించినప్పటికి, సెప్టెంబరు నెలలో 20 వేల టన్నులు ఉత్పత్తి సాధించిందని, అంటే దాదాపు ఫ్యాక్టరీ ఉత్పత్తి చేయగల స్థాయి అందుకున్నదని విశదంచేశారు

రైతులలో ఇది బాగా జాప్రియంచడానికి ఈ ఎరువుల ఖరీదులో సగం ఖర్చు కంపెనీ సబ్సిడీ ఇస్తుందని అంతేకాక సాంకేతిక సలహా కూడా ఇస్తుందని, అందువల్ల రైతులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టంచేశారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ప్రయోగ కేంద్రాలకి గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేటు ఉచితంగా సరఫరా చేయబడుతోందని శ్రీ అలీఖాన్ విశదం చేశారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్‌లోని మూడు వ్యవసాయ కళాశాలల్లోను, రాజేంద్రనగర్, తిరుపతి, బాపట్ల వ్యవసాయ కళాశాలల్లో అగ్రికల్చరల్ బి.ఎస్.సి. చదువుతున్న విద్యార్థులలో వారి యోగ్యతాస్థాయిలను పట్టి ప్రథమ ఉత్తీర్ణత పొందే విద్యార్థికి ఒక్కొక్క కళాశాలలో ఒక్కొక్కరికి ఒక్కొక్క స్కాలర్‌షిప్ ఇవ్వదలచుకున్నామని శ్రీ అలీఖాన్ ప్రకటించారు. ఈ స్కాలర్‌షిప్‌లు మూడు సంవత్సరాలు అమలులో ఉంటాయని ఆయన విశదం చేశారు.

శ్రీ అలీఖాన్‌తోపాటు కంపెనీ వ్యవసాయ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ రాయ్ పుద్దీరాజు కూడా ఉన్నారు.

కాంగ్రెస్ మహాసభ

అంబాలా లేదా హిస్సార్‌లో ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 : జనవరిలో జరిగే కాంగ్రెస్ విస్తృత సమావేశం అంబాలాలోగాని, హిస్సార్‌లోగాని జరుగుతుంది.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ నిన్న కాంగ్రెసు అధ్యక్షునితో ఈ విషయమై సమాలోచనలు జరిపారు.

సాంకేతిక వేత్తల నిరుద్యోగం

త్వరలో తొలగిపోగలదని మంత్రి శ్రీ నరసింహారావు ఆశాభావం

ఆంధ్రపత్రిక (ప్రతినిధి) హైదరాబాద్, అక్టోబరు 18:

రాష్ట్రంలో సాంకేతిక విజ్ఞానాన్ని అభ్యసించిన వారి ఉద్యోగావకాశాలు తగ్గడం తాత్కాలికమని, అది త్వరలోనే తొలగిపోగలదని విద్యామంత్రి శ్రీ పి వి. నరసింహారావు ఆశాభావాన్ని వ్యక్తపరచారు

ఈ పరిస్థితి తాత్కాలికమే అనీ, ఆందోళనపడనవసరం లేదనీ ప్రభుత్వం తొలగించగలదని ఆయన అన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విద్యార్థుల సంఘానికి మంత్రి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ అక్బర్‌అలీఖాన్ ఉత్సవానికి అధ్యక్షత వహించారు. విద్యకు సంబంధించిన పలు ప్రణాళికలో అందునా ప్రత్యేకించి సాంకేతిక విద్యకు సంబంధించి కొంతలోపం ఉందన్నది నిజమేనా అని మంత్రి శ్రీ నరసింహారావు అన్నారు. అది ఏమిటో తెలుసుకోవడానికి యత్నిస్తున్నాను. యువతరంవారు తమ బాధ్యతను గుర్తించకపోతే ప్రస్తుత గడ్డు పరిస్థితి అధిగమించడంకష్టసాధ్యంఅవుతుంది.

విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం పెరుగుదల విషయం ప్రస్తావిస్తూ, యువతరంవారు తీసుకునే పంథాపైనే దేశం ఎక్కువగా ఆధారపడి ఉంటుందన్నారు.

పరిశ్రమలకు, సాంకేతిక విద్యా సంస్థలకు మధ్య సమన్వయం ఉండాలని మంత్రి అన్నారు. పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ రంగం సంస్థలవారు, విద్యావేత్తలు కలసి కూర్చుని సాంకేతిక విద్యకు ఏవిధంగా మలచాలన్నది యోచించాలని అన్నారు.

పర్యావరణం, ధర్మం, కుటుంబ వ్యవస్థ, వృత్తులు దేశంలో ప్రాచీనంగా వస్తున్నవని ఆయన చెప్పారు. అయితే ప్రస్తుతం దేశములో ఏ కుటుంబాలు అయినా ఏ వృత్తినైనా స్వేచ్ఛగా స్వీకరించవచ్చునన్నారు. ఇది సాంఘిక న్యాయంపై ఆధారపడిన అంశమని అన్నారు.

వ్యవసాయ సంబంధమైన విద్యను నిర్లక్ష్యం చేయడం జరిగిందని, డిగ్రీ స్థాయిలోను, డిప్లొమా స్థాయిలోను వ్యవసాయ ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెట్టవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

భవిష్యత్తులో తాము నెరవేర్చవలసిన బాధ్యతను గుర్తించవలసిందిగా విద్యార్థులకు శ్రీ అక్బర్‌అలీఖాన్ విజ్ఞప్తి చేశారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఎం. ఎ. కయ్యూంఖాన్ నివేదికను చదివారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ జె.వి.ఎస్. రావు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ శ్రీరామ శర్మ వందనసమర్పణ చేశారు.

పనాజీ, అక్టోబరు 18: బొంబాయినుంచి మంగళూరు వెడుతున్న 55 టన్నుల పడవ "కాశీప్రసాద్" మొన్న రాత్రి గోవా తీరంలో అరేబియా సముద్రంలో తలక్రిందులు కావడంతో అందులోని అయిదుగురు నావికులు ఈదుకొని సురక్షితంగా ఒడ్డుకు చేరుకొన్నారు

హనోయ్‌నుంచి గట్టిహామీలు లభిస్తే బాంబింగ్ విరమణ

జాన్సన్‌యోచన: సైన్యాధికారులుమాత్రం వ్యతిరేక ధోరణిలో వున్న పరిస్థితి

వాషింగ్టన్, అక్టోబర్ 18:

ఉత్తర వియత్నాంపై అమెరికా పూర్తిగా బాంబింగ్ విరమించే విషయంలో శాంతిసాధన దిశవు కమ్యూనిస్టులు మాతో చర్చలు తీసుకొనగలరని హనోయ్ నుంచి హామీల కోసం అధ్యక్షుడు జాన్సన్ ఎదురుచూస్తున్నట్టు తెలుస్తున్నది.

బేషరతుగా బాంబింగ్ విరమణకు అమెరికన్ సైనికాధికారులు వ్యతిరేకిస్తున్నట్టు తెలియ వచ్చింది. కనీసం 9.6 కిలోమీటర్ల నిస్సైనిక మండలం వాస్తవమైన నిస్సైనిక మండలంగా రూపొందించడానికి హనోయ్ అంగీకరించాలని, నిస్సైనిక మండలానికి ఉత్తరంగా కల అమెరికా, దక్షిణ వియత్నాం స్థావరాలపై హనోయ్ కాల్పులు జరపరాదని వీరు కోరుతున్నారు.

అర్థవంతమైన శాంతి సంప్రదింపుల సాధనకు ఉత్తర వియత్నాం కోరిన అయిదు షరతులలో పూర్తిగా బాంబింగ్ విరమణ ఒకటని సైన్యాధికారులు అన్నారు.

హనోయ్ ఇతర కోర్కెలు ఇవి:—

నిస్సైనిక మండలం నుంచి అమెరికా దళ సంహరించుకోవాలి. నిస్సైనిక మండలం వెలుపల ఉత్తర వియత్నాం స్థావరాలపై కాల్పులు విరమించాలి. నపుంసకపు కాల్పులు విరమించాలి. ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాల గూఢచారి చర్యలు విరమించాలి. అమెరికా విమానాల నుంచి కరపత్రాలు వెదజల్లడం వంటి చర్యలకు పూనుకోరాదు.

బాంబింగ్ విరమణ ప్రారంభమైన తర్వాత, ఉత్తర వియత్నాం దీనివల్ల ప్రయోజనం పొందుతున్నదీ, లేనిదీ నిర్ణయించడానికి అమెరికన్ అధికారులకు ఎంత కాలం పడుతుందన్నది ఇప్పుడు అమెరికన్ సైన్యాధికారులను ఎదురుచూస్తున్న పెద్ద సమస్య.

నిస్సైనిక మండలం కింద గల అమెరికా, దక్షిణ వియత్నాం స్థావరాలపై కమ్యూనిస్టులు ఆకస్మికంగా దాడులు జరుపవచ్చునని కూడా వీరు ఆందోళన చెందుతున్నారు.

పూర్తిగా బాంబింగ్ విరమణవల్ల కమ్యూనిస్టులు సమ్మెలు మార్గాలను పటిష్ఠం చేసుకోడానికి అవకాశం ఏర్పడుతుందని కూడా వీరు భయపడుతున్నారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబింగ్ విరమణ వల్ల శాంతి సాధనకు కమ్యూనిస్టులు కొత్త చర్యలు తీసుకొనడానికి తోడ్పడగలదని హనోయ్ నుంచి హామీల కోసం అమెరికా అధ్యక్షుడు జాన్సన్ ఎదురుచూస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ హామీలు ఇవ్వడం మాత్రమే కాక ఏమి చర్యలు తీసుకుంటారో సూచిస్తూ హనోయ్ నుంచి సమాధానం రాగానే శీఘ్రంగా బాంబింగ్ విరమణకు జాన్సన్ సిద్ధంగాఉన్నారని ఇక్కడ సూచించబడుతున్నది.

సైగాన్‌లో అమెరికా రాయబారి బంకర్ నిన్న మూడుసార్లు దక్షిణ వియత్నాం అధ్యక్షుడు థియుతో సంప్రదింపులు జరిపారు. ఉత్తరవియత్నాంపై పూర్తిగా బాంబింగ్‌విరమణఉద్దేశించిన కొత్త పథకంపై వారుచర్చలు జరిపారని ఉన్నత వియత్నాం అధికారి చెప్పారు.

అమెరికా విదేశాంగమంత్రి రస్క్ నిన్న వాషింగ్టన్‌లో న్యూజిలాండ్ ప్రధానితోను, ఆస్ట్రేలియా విదేశాంగమంత్రితోను చర్చలు జరపనున్నారు.

పారిస్ శాంతిచర్చలు ప్రస్తుత ప్రాథమిక దశనుంచి రెండవదశకు చేరుకొనడానికి తోడ్పడే పక్షంలో బాంబింగ్ విరమణ జరుపవచ్చునని న్యూజిలాండ్ ప్రధాని సమర్థిస్తున్నారు.

ఈ సమస్యపై ఏకీభావాన్ని గురించి దక్షిణకొరియా, ఫిలిప్పీన్స్ అధ్యక్షులకు, థాయ్‌లండ్ ప్రధానికికూడా తెలియజేస్తున్నారు.

సింగపూర్ దౌత్య కార్యాలయం ధ్వంసం

ఇండోనీసియా విద్యార్థుల ప్రతీకార చర్య

జకార్తా, అక్టోబరు 18: సింగపూర్ ప్రభుత్వం ఇద్దరుఇండోనీసియన్ మెరైన్ సైనికులను ఉరితీసినందుకు ప్రతీకారంగా 400 మంది విద్యార్థులు నిన్న ఇక్కడ సింగపూర్ రాయబారకార్యాలయం మైనే, సింగపూర్ డిప్యుత్యోద్యోగం నివాసాలపైనా దాడి చేశారు.

విద్యార్థులు పాడుగాటి వెదురు కర్రలను పుచ్చుకొని ఫర్నిచర్‌ను బద్దలు కొట్టారు. సింగపూర్ పతాకాలను చించివేశారు.

సింగపూర్ డిప్యుత్యేత్తలందర్నీ నేటి ఉదయమే ఇండోనీసియా హెచ్చరికలకు దేర్చారు.

విద్యార్థులు వచ్చేవరకు సింగపూర్ రాయబార కార్యాలయంపక్క కాపలాపున్న ఇండోనీసియా సైనికులు విద్యార్థులు రాగానే అదృశ్యమైనారు.

—:o:—

బాంబింగ్ విరమణపై థియూతో తిరిగి బంకర్ చర్చలు

సైగాన్, అక్టోబర్ 18 : ఉత్తర వియత్నాంపై బాంబింగ్‌ను ఆపివేసే విషయాన్ని గురించి అమెరికా ఆలోచిస్తున్నట్లు ప్రపంచమంతటా వదంతులు ప్రబలివున్నా, దక్షిణ వియత్నాంలోని అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్‌బంకర్ మూడవ సారిగా తిరిగి నిన్న అధ్యక్షుడు గుయెన్‌వాన్ థియూతో చర్చలు జరిపారు.

శ్రీ థియూ నిన్న మధ్యాహ్నం పైన్యాధికారులను ఉద్దేశించి చేయవలసిన ప్రసంగాన్ని రద్దు చేసుకున్నారు. ప్రధాని ట్రాన్‌వాన్ నిన్న ఉదయం అధ్యక్షుని కలుసుకుని, ఆ తర్వాత మంత్రివర్గం సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

జైగురిలో 20 వేల మంది దుర్మరణం

కలకత్తా, అక్టోబర్ 18 : ఇటీవలి వరదలలో పశ్చిమబంగ, పశ్చిమ పాకిస్తాన్‌లలో సుమారు 20 వేల మంది మృతి చెందినట్టు అధికారిక సమాచారం తెలియజేస్తోంది. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

సిలిగురిలో నేడు కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ అతుల్యఘోష్‌నుంచి అందిన సమాచారాన్ని శ్రీ సేన్ పత్రికా గోష్ఠిలో వెల్లడిస్తూ, ఉత్తర బెంగాల్ యాత్రా పూర్తి చేసుకొని ఆదివారం నాడు కలకత్తాకు తిరిగి వస్తానని అన్నారు.

కేంద్ర ప్రభుత్వంలో మార్పులు: ఢిల్లీలో ఊహాగానం

న్యూఢిల్లీ, అక్టోబరు 18 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి డా. జకీర్‌హుసేన్‌తో 20 నిముషాలసేపు చర్చలు జరిపారు.

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు త్వరగా జరుగుతాయంటూ రాజధానిలో వదంతులు ప్రబలి ఉండగా, రాష్ట్రపతితో ప్రధాని సమావేశం జరిపారు. అయితే ఈ సమావేశానికి కేంద్ర మంత్రివర్గంలోని మార్పులకు ఏమి సంబంధంలేదని అభిజ్

ఆంధ్ర పచిత్ర
వారపత్రిక చదవండి

నరసమైన ధరలలో
టోకుగా లేక చిల్లరగా
మీకు అవసరమైన
ఎలెక్ట్రికల్ సామగ్రికి
మాతో సంప్రదించండి
R K Trading co.,
Electrical Dealers
1/380 Mint Street
(Near Select Talkies)
MADRAS—1.

తెల్లవెంట్రుకలుండవు
పోగడం మాకు ఇష్టంలేదు. కానీ "హా కేశ కలకల్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లనివిగా మారి, అటుపైన నల్ల వెంట్రుకలే వచ్చును ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి కళుకోమాపువృద్ధి పరచును లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర: రు 10
Western India Co. (S. N.)
P O Katri Sarai (Gava)



పత్రికా కార్యాలయం: 4—1—823/1, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్, హైదరాబాద్ (ఎ. పి.)

కాశ్మీర్‌లో సామ్యవాద వ్యవస్థ స్థాపన

రాష్ట్ర ప్రభుత్వ కృత నిశ్చయం: ముఖ్యమంత్రి సాదిక్ పునరుద్ఘాటన

శ్రీనగర్, అక్టోబర్ 18:

భారతదేశంలోని ఇతర ప్రాంతాలతో పాటు తమ రాష్ట్రంలో కూడా సోషలిస్టు వ్యవస్థను నెలకొల్పడానికి తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ పునరుద్ఘాటించారు.

ఇక్కడికి 34 మైళ్ల దూరంలోని బండిపోర్‌లో నిన్న జరిగిన ఒక బహిరంగసభలో శ్రీ సాదిక్ మాట్లాడుతూ. కొత్త ఆర్థిక, సాంఘిక వ్యవస్థను నెలకొల్పుకునే లక్ష్యాన్ని సాధించేందుకే 1931 లో సంస్థానంలోని భూస్వామ్య నిరంకుశత్వంపై రాజకీయ పోరాటాన్ని ప్రజలు ప్రారంభించారన్నారు.

విద్రోహచర్యలద్వారా రాష్ట్రంలో ప్రజా జీవితాన్ని అల్లకల్లోలం చేయాలని పాకిస్తాన్ ప్రయత్నాలు చేసినప్పటికీ, గత 20 సంవత్సరాలలోను కాశ్మీర్ వివిధరంగాలలోను ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. కాశ్మీర్ ప్రజలు తమ ఆశయాలను కట్టుబడి, పాకిస్తానీయులను ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు.

ప్రాంతీయతత్వానికిగాని, మతతత్వానికిగాని కాశ్మీర్ ప్రజలు ఎప్పుడూ తొంగలేదన్నారు.

మరల కాశ్మీర్‌పై దాడిచేస్తే, 1965లో వ్వా కాశ్మీర్ ప్రజలు గట్టిసమాధానం ఇవ్వగలరని గుర్తుంచుకోవాలని పాకిస్తాన్‌ను హెచ్చరించారు.

1947లో కాశ్మీర్ ప్రజలు షేక్‌అబ్దుల్లా నాయకత్వాన కావాలి భారతదేశ విధానాన్ని ఎన్నుకున్నారని, రమ ఆశయాలయిన, సోషలిజం, లౌకిక విధానం, ప్రజాస్వామ్యాలను పాకిస్తాన్‌లో స్థానం లేదన్న కారణంగా పాకిస్తాన్‌ను కాశ్మీర్ ప్రజలు త్రోసివుచ్చారని ముఖ్యమంత్రి చెప్పారు.

పాకిస్తాన్‌లోని రైతులు అక్కడి భూస్వామ్య విధానంక్రింద నలిగిపోతున్నారని, వారికి విముక్తి కనిపించడం లేదనీ అన్నారు.

పుష్కర స్నానం

(1 వ పేజీ తరువాయి)

స్తోంది.

అయితే వచ్చినవారు మాత్రం ఎప్పుడు విజయవాడ పట్టణంలో ఎక్కువగా తిష్ట వేయటంలేదు. చాలామంది రాత్రిపూట వచ్చి తెల్లవారక మునుపే వెళ్లిపోతున్నారు. స్నానం చేసినవారికి కనకదుర్గ అమ్మవారి దర్శనం అందటంలేదు. అందువల్ల అమ్మవారి పవిత్ర స్నానం కూడా చేసుకోకుండానే యాత్రికులు కొందరు వెళ్లిపోవాల్సివస్తోంది. ఇగ్గయ్యపేట నుండి టూరిస్టు బస్సులో వచ్చిన ఒక బృందంవారు యీ ఉదయం 11 గంటలకు స్నానాలు చేయటం తీర్థప్రశాద్రం పెట్టటం ముగించుకొని అమ్మవారిని దర్శించపోయారు. అయితే అప్పటికే కొండమీద విపరీతమైన రద్దీ ఉండటంతో ఆలయ తలుపులు మేసేలోపల అమ్మవారిని దర్శించటం సాధ్యంకాదని, మళ్లీ మధ్యాహ్నం 3 గంటలకు కాని అమ్మవారిని దర్శించటం సాధ్యం కాదని వెంటనే వెళ్లిపోవటానికి నిశ్చయించుకున్నారు.

కనకదుర్గ కొండమీదికి ఘాట్‌రోడ్డుకుండా నడిచి పోనివ్వటంలేదు.

శంకర మఠం ప్రక్క నుండి కూడా మెట్ల మీదుగా పైకి వెళ్ల నివ్వటం లేదు. నటరాజస్వామి ఆలయం ప్రక్క నుండి మాత్రమే పైకి పోవాలి. శంకరమఠం ప్రక్కన మెట్ల మీదుగా గాని లేక ఘాటురోడ్డు మీదుగా గాని క్రిందికి రావాలి.

ఈ ఏర్పాట్ల వల్ల నటరాజస్వామి ఆలయం దాటి దుర్గాదేవి ఆలయానికి వెళ్లటానికి త్రోవలో టిక్కెట్లు అమ్మటం ఏర్పాటు చేసిన చోటు నుండి 'క్యూ' ప్రారంభం అవుతుంది. దాదాపు 150 గజాల యీ క్యూలో నిలవాలి పోవాలి. ఈ 'క్యూ' నడక చీమ పాకినట్లు ఉంటోంది. అమ్మవారి సన్నిధికి చేరేటప్పటికి కనీసం మూడు నాలుగు గంటలు పట్టుతోంది. అందువల్ల స్నానాలు పుష్కర విధులు పెట్టుకున్న తరువాత ఉదయం పూట అమ్మవారిని దర్శనం చేసుకోటానికి అవకాశం లేక చాలా మంది భక్తులు నిరాశతో వెళ్లిపోతున్నారు.

నిన్నటి రోజుకన్నా యీ రోజు చాలాఎక్కువ మంది అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక టిక్కెట్లు ద్వారా డబ్బు కూడా ఎక్కువ వచ్చింది. నిన్నటి రోజు 60 వేలమంది అమ్మవారి దర్శనం చేసుకున్నారని అంచనా.

ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రు 3000 లు వసూలయింది.

శీతానగరం రేవులో ఈరోజు 120 వేల మంది స్నానాలు చేశారని అధికారులు తెలియచేస్తున్నారు.

కాఫీ, తినుబండారాలు, చల్లని పానీయాలను విక్రయించే ఆటోమాటిక్ యంత్రాలను తయారుచేసిన శ్రీ జె. రంగనాయకులు సీతానగర పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపు సూపరింటెండింగ్ ఇంజనీర్) విజయవాడ ఎగ్జిబిషనులో ఆ యంత్రాలు పనిచేసే తీరును వివరిస్తున్నప్పటి ఫోటో.

ప్రభుత్వ ప్రకటనల విధానం

మంత్రి లక్ష్మణ్ బాబూజీ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18 : ప్రతి మూడు మాసాలకు ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చే జాబితాను పరిశీలన చేస్తూ ఉంటుందని జనసంబంధశాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణబాబూజీ జనసంబంధ కార్యాలయంలో జరిగిన పత్రికా ప్రతినిధుల సభలో చెప్పారు.

ఇందులో నలుపు, తెలుపు జాబితాలంటూ లేవని వివరణ పూర్వకమైన ప్రకటనలు పత్రికలకు అందినప్పుడు ఎప్పుడు పడితే అప్పుడూగా జాతీయ పర్వ దినోత్సవాలప్పుడు అందరికీ ఇస్తారని, దినపత్రికలకు వారపత్రికలమకూడా ఇందులని ఉన్నాయలో ఆయన అన్నారు. మాస పత్రికల సంగతి వాస్తే చూస్తానన్నారు. ఆరోపణలు కేసులు ఉన్న పత్రికలకు మటుకు ఇది వర్తించదన్నారు. ప్రభుత్వం లేక ప్రజా సంస్థల ఆధ్వర్యాన జరిగే ఉత్సవాలకు జాతీయ భావాలుగల పత్రికలన్నీ అపూర్వమైన ప్రచారం ఇవ్వాలని కోరారు.

ఈ ప్రచారం సరిగా చేయని పత్రికలకు వివరణమైన ప్రకటనలు ఇవ్వాలాలేదా అనేది ప్రభుత్వ విచక్షణకు సంబంధించిన అంశమన్నారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ప్రతి సంవత్సరంవలెనే రాజధానిలో, రాష్ట్ర మంతటా వేడుకగా జరపాలని, వాడవాడలా రాష్ట్ర ఉత్సవాలు దుర్భిక్షానికి ఏ ప్రజలు గురయినా ఉత్సాహంతో జరుపుకోవాలని మంత్రి అన్నారు.

నవంబర్ 14 నుంచి స్త్రీ, శిశు సంక్షేమ సప్తాహం డిసెంబర్ ఆఖరు వారం యాత్రికసప్తాహం జరుపుతున్నారని తెలిపి ప్రజలు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రోత్సవ నిర్వహణకు మేయర్ అధ్యక్షతను రాజధానిలో సంఘం ఏర్పడిందన్నారు.



విజయవాడ హారుతిటాకీస్ వద్ద శుక్రవారం ఉదయం మూడవ నెంబర్ సిటీబస్సు, లారీ డీకొన్న ప్రమాదం. తలక్రిందులైన లారీ వెనుక చక్రాలు పూడి దూరంగా పడిన దృశ్యం ఈ చిత్రంలో చూడవచ్చు.

అజాద్ హింద్ ఫౌజ్ రజతోత్సవం

21వ తేదీన హైదరాబాదులో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18 : అక్టోబర్ 21వ తేదీన రాజధానిలో నగరవాసులు, రాష్ట్రప్రజలు ఆజాద్ హింద్ తాత్కాలిక ప్రభుత్వ స్థాపన రజతోత్సవ సభలు వేడుకలు వైభవంగా జరపాలని జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణబాపూజీ నేడు పత్రికా విలేఖరులకు చెప్పారు.

ఆ రోజు ఉదయం పూలదండలు జరపాలని, సాయంత్రం సభలు జరపాలని ఆయన కోరారు. రాష్ట్రప్రభుత్వం 25 వేల రూపాయలు ఇందు నిమిత్తం మంజూరు చేసిందన్నారు.

రాజధానిలో ఆరోజు సాయంత్రం, నాలుగు గంటలకు పబ్లిక్ గార్డెన్స్ ఎదురుగా జరిగే బహిరంగ సభకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారని, నేతాజీకి స్వంత వైద్యునిగా పనిచేసిన డాక్టర్ డి.ఎస్. రాజు, అంతరంగిక కార్యదర్శిగా పని చేసిన శ్రీ ఇ. భాస్కరన్ ఆ సభలో ప్రసంగిస్తారని, ఆజాద్ హింద్ ఫౌజుతో సంబంధం ఉన్నవారికి సత్కారంకూడా జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

—:o:—

మోటారులంచి పేలి వందలాది మృతి

మనిలా సమీపాన దుస్సంఘటన

మనిలా, అక్టోబర్ 18 : బాంబోవాంగ్ నగరం వార్ఫ్‌లో మొన్నరాత్రి గాసోలీన్, కిరసనాయిలున్న ఒక మోటారు లాంచిలో పేలుడు సంభవించిన కారణంగా 'వందలాదిమంది మరణించి వుంటారని' భావించబడుతున్నదని, మరికొన్ని వందల మంది గాయపడ్డారని మనిలాటైమ్స్ పత్రిక ప్రకటించింది.

లాంచిలో పాటు, వార్ఫ్ అంతా తగలబడిపోయిందని ఆ వార్త తెలుపుతున్నది.

ఈ లాంచిలో 650 అయిదు గాలన్ల గాసోలీన్ డబ్బాలు, పరో అన్ని డబ్బాల కిరసనాయిలు ఉన్నట్లు ఫిలిప్పీన్స్ వార్తా సంస్థ పేర్కొన్నది.

నౌకాదళం అధికారులు గాని, తీర రక్షక దళంగాని, ఫిలిప్పీన్స్ పోలీసుశాఖగాని ఈ వార్తను ధృవీకరించలేదు.

ఇదిలా ఉండగా, ఈ పరిసర ప్రాంతంలో యిటీవల జరిగిన ఘోరీ ప్రమాదంలో గల్లంతైన వందమంది జాడ యింకా తెలియరాలేదు. ఆ ప్రమాదంలో పది మంది మరణించారు.

(యు. ఎస్. ఐ)

లండం పుచ్చుకున్న నేరానికి సబ్‌ఇన్స్పెక్టర్ అరెస్టు

కర్నూలు, అక్టోబరు 18 : నిన్న మూడు వందల రూపాయల లంచం పుచ్చుకున్నప్పుడు కర్నూలుతాలూకా గూడూరు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కుశల్‌సింగ్‌ను అవినీతి నిరోధ శాఖవారు పట్టుకున్నారు. ఆయనను అరెస్టుచేసి జామీనుపై విడుదల చేశారు. (స్వ.వి.)

శ్రీ కె. వెంకట్రామారెడ్డి

వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 18 : వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ కె. వెంకటరామారెడ్డి ఏకగ్రీవంగా అక్టోబరు 15వ తేదీన వరంగల్‌లో జరిగిన జిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశంలో ఎన్నికైనారు. జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి శ్రీ పున్నయ్యచౌదరి సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ రావూరి వీరయ్య శ్రీ వెంకట్రామారెడ్డి పేరును అధ్యక్ష పదవికి ప్రతిపాదించారు. శ్రీ ఇ. జనార్దనరెడ్డి బలపరిచారు. 71 మంది సభ్యులలో 55 మంది సమావేశానికి హాజరయినారు.

హైదరాబాద్, అక్టోబరు 18: "స్ట్రక్చర్ పెట్రాలజీ అండ్ జియో కెమిస్ట్రీ ఆఫ్ గ్రానైట్స్ ఆఫ్ ఘటకేసర్, ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై థీసిస్ సమర్పించిన ఉస్మానియా యూనివర్శిటీ జియాలజీ లెక్చరర్ శ్రీ ఎస్. సీతారామయ్యను, జియాలజీలో పిహెచ్. డి., డిగ్రీ ప్రదానానికి అర్హులుగా నిర్ణయించినట్లు, ఉస్మానియా యూనివర్శిటీ ప్రకటించింది.

ఖమ్మం, కడప ప్రాంతాలలో రేడియో ధార్మిక శక్తి ఖనిజాలు

అణుశాఖచే భూగర్భ పరిశోధన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 18 ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాలకై యిటీవల విమానాలలో సర్వే చేసినప్పుడు ఖమ్మం ప్రాంతంలో రేడియో ధార్మికశక్తిగల ఖనిజాలు కనిపించాయి. ఇప్పుడు యీ ఖనిజాలను గురించి అణుశక్తిశాఖవారు భూమిపై పరిశీలన జరుపుతున్నారని తెలుస్తోంది. దీనికి సంబంధించి కడప తూర్పు ప్రాంతం, ఖమ్మం ప్రాంతాల పటాలను సిద్ధం చేశారు. విమానాలద్వారా చేసిన సర్వే ఫలితాలను, భూగర్భ పరిశోధనా ఫలితాలను ఇప్పుడు సమన్వయం చేస్తారు.

బారెంపూడి, పెదగవలకొండ, తరికుంట, జంగమరాజుపల్లె, నాగసానిపల్లె, కాదుకాయ, అగ్గిగుండాలవద్ద యీ ఖనిజాలు ఎక్కువగా కనిపించాయి. కడప తూర్పుప్రాంతంలో జరుపుతున్న భూగర్భ సర్వేఫలితాలు ప్రోత్సాహజనకంగా వున్నట్లు తెలుస్తోంది.

మందు సామగ్రి తరలి ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, అక్టోబరు 18: తూర్పు గోదావరిజిల్లా కాకులవారిలెంలో మందు సామాన్లు పేలి ముగ్గురితీవ్రగాయాలయినవారు.

మందు సామగ్రి తరలు చేస్తుండగా పేలుడు ప్రమాదం జరిగి. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చి ఒకరి పరిస్థితి గడ్డుగా ఉంది.

బియ్యం సప్లయి లేని గ్రామీణ ప్రాంతాలు

విశాఖపట్నం జిల్లా ప్రజల ఇక్కట్లు: అధికారుల తప్పులవల్ల చిక్కులు

(స్వకీయ విలే)

విశాఖపట్నం, అక్టోబర్ :జిల్లాలో రేషనింగ్ లేని ప్రాంతాలకు సప్లయి చేయడానికి బియ్యం విడుదలవడ్డని ఆహార ధాన్యాల వాణిజ్య సంస్థలో సప్లయి శాఖవారు ఆదేశం ఇవ్వడం ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది.

జిల్లా సివిల్ సరఫరాల వ్యవహారాలు చూసేవారు అధికారులు చేయడ్డారు. గ్రామీణ ప్రాంతాలలోని 20 లక్షల మంది యిబ్బందికి గురవుతారు.

తలవని తలంపుగా జరిగే మార్పుల వల్ల జిల్లా అధికారులకు ఇబ్బంది ఏర్పడుతున్నది. బ్లాక్ మార్కెట్ లాభసాటిగా ఉంది. గ్రామీణ ప్రాంతాలకు అవసరాలకు తగిన బియ్యం సరఫరాచేయడంలో ఖిన్నరోజులు సివిలు సప్లయి అధికారులు విపలురయినారు.

ఇంతవరకు నెలకు టన్నుల మేరకు బియ్యాన్ని సివిల్ శాఖవారు కేటాయిస్తూ వచ్చారు. ఇప్పుడు నేరుగా సింగరేణి విశాఖపట్నానికి చిన్న నిలువలను తరలించవద్దని అధికారులను ఆదేశించారు.

జాయింట్ కలెక్టర్ శ్రీ బి. ఎస్. యుగంధర్, శ్రీ వై. పిచ్చయ్యలు బియ్యం రవాణాకు ఏర్పాట్లు చేశారు. పశ్చిమ గోదావరి నుంచి వాణిజ్య ప్రతివిడికపై బంగారు తీగెలు వస్తున్నాయి. అవి ఈ జిల్లాలో వినియోగించరు. ఇంతవరకు వచ్చింది కూడా పెద్ద మొత్తం కాదు కొను నాసిరకం.

గ్రామీణ ప్రాంతాలలో నైతిక ప్రచారం చేయాలని సివిల్ సప్లయి అధికారులు పట్టుడి చేస్తున్నా అది ఏమంత ప్రయోజనకారిగా లేదు.

జాయింట్ కలెక్టర్ శ్రీ బి. ఎస్. యుగంధర్ హైదరాబాద్ వెళ్లారు. నిబంధనలను, ఆంక్షలను సడలించవలసిందిగా సివిల్ సప్లయి కమీషనర్‌కు ఆయన వివరించడానికి యత్నిస్తారు.

బుడాపెస్ట్, అక్టోబరు 18 : చెకోస్లొవాకియానుంచి తమ సైనిక దళాలను ఉపసంహరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటున్నామని హంగరీ ప్రధాని జనోఫాక్ నిన్న పార్లమెంటులో ప్రకటించారు.

అస్మరణము
2039 చ. గజములలో నాలుగు బెడ్ రూములు గల బంగళా. 30—10—68 లోగా సంప్రదించండి అడమ్స్, వైట్‌హౌస్ వార్తక వెనుక, నుపులాలోడ్, హైదరాబాద్,

ట్రాన్సిస్టర్
నెలకు 10/- వంతున చొప్పున చెల్లించదగిన ఎపోక్ మోడల్ ఎల్‌పరక్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ పొందండి రు 265/- Capital Traders (AIM) P B 1477, Delhi-6

ఆస్తమా వ్యాధి పూర్తిగా బాగైనది
వైద్యశ్రీ గ్రంధే రఘురామగుప్తగారికి,
అమరజ్యోతి ప్రొడక్ట్స్
మార్కాపురం, కర్నూలుజిల్లా ఆం. ప్ర.
P. B. NO. 26. పిన్ : 22.

భవదీయుడు!
నమస్కారములు! నా భార్యయగు శ్రీమతి షరీఫాబీ 3 సంవత్సరములుగా, ఆస్తమా వ్యాధితో బాధపడుచుండెడిది. ఆమెకు ఆయాసము, దగ్గు, పిల్లికూతలు ఉండినవి. మీ దయవలన తమవద్ద అవుషధము సేవించిన వెంటనే ఆమెవ్యాధి గుణమైనది. మొత్తముపై మీవద్ద 6 మాసములు అవుషధం సేవించితిమి. వ్యాధి పూర్తిగా గుణమైనది. మీకు మా కృతజ్ఞతలు.
S. A. ఖాదర్,
ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ ఎక్సైజ్, జానంద్యాం P.O. కర్నూలుజిల్లా, A. P.

డా॥ గ్రంధే రఘురామగుప్త

వైద్యశేఖరా!
నమస్కారములు. నేను 10 సంవత్సరముల నుండి తీవ్రమైన ఆస్తమా వ్యాధితో బాధపడుచుంటిని. ఆయాసము, పిల్లికూతలు, దగ్గు, నన్ను ఎంతో బాధించినవి. జీర్ణశక్తి పూర్తిగా దెబ్బతిన్నది. మీరు నన్ను పరీక్షచేసి అవుషధము ప్రారంభించితిరి. మొదటి వారములోనే ఎంతో నెమ్మది ఎస్సలు కలిగినది. ఇప్పుడు నాకు ఆస్తమావ్యాధి ఏమాత్రముకూడాలేదు. మీ రుణము నేను ఎప్పటికీ తీర్చుకోలేను. పరమేశ్వరుడు మీకు ఆయురారోగ్య ఐశ్వర్యములు నొసగుగాక
G. M. శ్రీనివాసులు శ్రేష్ఠి,
L. I. C. ఏజంట్, కొత్తపేట, చంద్రగిరిపోస్టు, చిత్తూరుజిల్లా, పోస్ నెం 41.

కేటలాగుకై 25 పైసల స్టాంపులు కంపెనీకి పంపండి
— SUVARNA

ఫిలిప్స్
కమాండర్
ఎంతో
ముందంజవేసిన
ట్రాన్సిస్టర్
రేడియో



7 ట్రాన్సిస్టర్లు, 2 డయోడులు, 3 వేవ్ బాండ్‌లు, షార్ట్‌వేవ్ పైన్ ట్యూనింగ్, 2 స్పీకర్స్, టైల్‌లైటు. ధర రూ. 485/- ఎక్స్‌ట్రా క్వాలిటీతో రేడియో, ఇతర వన్నెలు ఆదనం.

PHR 4062 TEL

వరిక్రొత్తదయిన యీ ఫిలిప్స్ ట్రాన్సిస్టర్ పోర్టబుల్ రేడియో, వనితనంద ఎన్నో యితర పెద్ద వాటికంటె ముఖ్యమైనది. మేలయినది ఫిలిప్స్ సొనారమిక్ ట్రాన్సిస్టర్‌లో 'కమాండర్' అతి అధునాతనమయినది —

ఫిలిప్స్ ఎన్నికలకాల వుత్తమోత్తమమయిన రేడియోను అందచేస్తుంది మీకొనవలసిన రేడియో ఎన్నుకొనేందుకు మీ ఫిలిప్స్ డీలరు తోడ్పడగలరు. మీరు ఫిలిప్స్ రేడియోకొనే దేశంలో వుండే ఫిలిప్స్ నిపుణుల చేత ఎక్కడయిన సర్వీసింగ్ చేయించుకోవచ్చును.

PHILIPS
ఫిలిప్స్
సొనోరామిక్
రేడియో

బ్యాటరీలు యివ్వడు సిద్ధముగా లభిస్తున్నవి

అనుమతింపబడిన ఫిలిప్స్ రేడియో మెయిన్ డీలర్లు
మోడరన్ ఆటో స్టోర్సు
కాన్వెంట్ స్ట్రీటు, విజయవాడ-1.
బ్రాంచీ: ప్రకాశం రోడ్డు, గవర్నరుపేట. విజయవాడ-2
వైజాగ్ రేడియో కం,
విశాఖపట్టణం
బ్రాంచీ, శ్రీకాకుళం

సబ్-డీలర్లు
సౌండ్ & లైట్ కార్పొరేషన్, ఏలూరు రోడ్డు, విజయవాడ
వి. సదాశివరావు, చల్లపల్లి
సీతారామ రేడియో స్టోర్సు, ఉయ్యూరు - మచిలీపట్టణం
శంకర్ రేడియో & ఎలెక్ట్రికల్ హౌస్, కైకలూరు
శ్రీనివాస రేడియో స్టోర్సు, ఇగ్గయ్యపేట
శ్రీ వెంకటేశ్వర రేడియో హౌస్, తిరువూరు
శ్రీరామా రేడియో స్టోర్సు, గుడివాడ
వాణి రేడియో హోమ్, అనకాపల్లి
సరస్వతి మ్యూసికల్స్ & ఎలక్ట్రికల్స్, పార్వతీపురం
విజయ ఎలక్ట్రానిక్స్, విజయనగరం
శ్రీ వెంకటేశ్వర రేడియో హోమ్, నరసిపట్నం
సయీద్ రేడియో హవుస్, ఇచ్ఛాపురం
తాజుద్దీన్ ఏజెన్సీస్, సాలూరు

గంటల పంచాంగం

శ్రీ శోభకృత్ సం. అశ్వయుజ బ. ద్వాదశి 1968 సం. అక్టోబరు 19 శనివారం
శు: ద్వాదశి: సా. 10.2 పుష్య: సా. 10.26, పర్వ్య: సా. 5.20 మొదలు 6.52 వరకు.

1968 సం. అక్టోబరు 20: ఆదివారం
ఆది: త్రయోదశి: సా. 8.19, చతుర్దశి: తె. 6.1, ఉత్తర: సా. 9.25 పర్వ్య సా. 5.15 మొదలు 6.44 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శోభకృత్ సం. అశ్వయుజ బ. ద్వాదశి
శనివారం

డా. హరగోవింద్ ఖొరానా

—:o:—

1968 వ సంవత్సరంలో ఒక భారతీయ శాస్త్రజ్ఞుడికి మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి నోబెల్ బహుమతి లభించింది. ఆ శాస్త్రవేత్త డా. హరగోవింద్ ఖొరానా. ఆయన ప్రస్తుతం అమెరికాలో ఉన్నారు. గన్‌కాన్సిల్ విశ్వవిద్యాలయంలో ఎంజైమ్ పరిశోధన విభాగంలో పనిచేస్తున్నారు. -యన, తక్కిన ఇద్దరు జీవాణు రసాయన శాస్త్రంలో పరిశోధనలు చేశారు. ఈ పరిశోధనలు ఆ ముగ్గురూ కలసి చెయ్యలేదు. ఎవరికి వారు విడిగా చేశారు. ఈ పరిశోధనలకు విషయం ఒక్కటే. జీవాణు పరిణామను గురించి ఆ పరిశోధన జరిగింది. ముగ్గురు శాస్త్రజ్ఞులలో శ్రీ నైరెంబర్గు అనే ఆయన ముందు ఈ జీవాణు పరిభాషా పద్ధతిని తెలుసుకున్నారు. ఆ తరువాత డా. కోరానా - భారతీయుడైన శాస్త్రజ్ఞుడు - డా. కోరానా - భారతీయుడు స్వాత్వాన్ని వదులుకొని, అమెరికన్ పౌరస్వత్వాన్ని పుచ్చుకున్నట్లు కూడా చెప్పబడుతున్నది. అసలు భారతీయ శాస్త్రజ్ఞులు విదేశాలకు వెళ్లి; అప్పటి పరిశోధనలు చెయ్యడిమ, అధ్యాపకాది వృత్తులలో చేరడము ఏ విధంగా చూచినా విచిత్రం అనిపిస్తుంది. అది వారి తప్పు అని లేదు. డా. కోరానా ఉదంతం చూస్తే, ఆయన విదేశాలలో చదువు, కొని పరిశోధనలు ముగించుకొని భారతదేశం వచ్చారని, ఇప్పటి ఉద్యోగం కోసం ప్రయత్నించారని, ఆ ఉద్యోగం దొరక్కక, అమెరికాకు వెళి అప్పటి ఉద్యోగంలో కుదురుకున్నారని చెబుతారు. ఇది ఇట్లా ఈ ఒక్క శాస్త్రజ్ఞుడి యందే జరిగిందని అనలేము. భారతీయులైన అనేకమంది శాస్త్రజ్ఞులు ఇతర దేశాలలో ఉండి పనులు చేస్తున్నారు. కేంద్ర విద్యాశాఖ వారి అందనా ప్రకారం ఒక్క అమెరికాలోనే 1000 మంది దాకా భారతీయులైన శాస్త్రజ్ఞులు ఉన్నట్లు తెలుస్తున్నది. ఇదే విధంగా ఇంకా ఇతర దేశాలలో ఎని చేస్తున్న భారతీయులు గూడా ఉండి ఉంటారు. ఇంతమంది శాస్త్రజ్ఞులు విదేశాలకు ఎందుకు పోతున్నారు అన్న విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచించలేదని అనలేము. కాని ఆ ఆలోచన వృథా ఆలోచనగా మాత్రమే ఉంటుంది. ఈ మేధావుల విదేశీ వలస మన ఒక్క దేశం ముఖాన్నే లేదని, చాలా దేశాలు ఈ బాధ పడుతున్నాయని ఇప్పటి వాదించవచ్చు. కాని డా. కోహరాణా వంటి శాస్త్రజ్ఞులు ఉద్యోగం కోసం ప్రయత్నించడం, ఆ యత్నకు ఉద్యోగం దొరక్కపోవడంవంటి విషయాలకు ఎవ్వరూ సమాధానం చెప్పలేరు. అది మన అసమర్థతకు, అవ్యవస్థకు ప్రథమ ఉదాహరణం

దేశంలో డబ్బు పెట్టి ఎన్నో విజ్ఞాన శాస్త్ర పరిశోధన సంస్థలు పెట్టారు. అవి గాక దేశంలో ఎన్నో విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఆ పరిశోధన సంస్థలలోనూ, ఈ విశ్వవిద్యాలయాలలోనూ జరుగుతున్న శాస్త్ర పరిశోధనల స్వరూపం ఏమిటో భగవంతునికే తెలియాలి. లోక ప్రసిద్ధి పొందిన ఒక్క శాస్త్ర పరిశోధనకూడా వీటిలో జరిగినట్లు లేదు. శాస్త్ర విద్యలో పరిశోధనలు ఇచ్చినవారు గుమాస్తా ఉద్యోగాలకు దిగజబడవలసిన స్థితి ఉన్న ఈ దేశంలో ఈ విధమైన అవ్యవస్థకు అదేమాట. ఈ అవ్యవస్థ, శాస్త్రజ్ఞుల మన్నారు సి. ఎస్. ఐ. ఆర్. కృషివంటి వారివలన బాగుపడుతుందా? ఈ సి. ఎస్. ఐ. ఆర్. ఇటీవల కొంత రగడకు గురి అవుతూ గూడా వస్తున్నది. అందుచేత భారతదేశంలోని మనం ముందు అత్మ పరిశోధనం చేసుకోవలసిన అవసరం కనిపిస్తున్నది. శాస్త్ర పరిశోధనలకు మన దేశంలో ఉన్న అవకాశాలు సువ్యవస్థితమై ఉన్నాయి? పరిశోధనలు చేసేవారికి మన్నన ఉందా? ప్రోత్సాహం ఉన్నదా? ఇతర దేశాలను చూస్తే ఆ దేశాలు ఒక్కప్పుడు ఆర్థికంగా మన దేశం వంటి స్థితిలో ఉన్నప్పుడుగూడా శాస్త్ర విద్యలకు ఇచ్చి ఉన్న ప్రోత్సాహం విషయం పరిశీలనకి ఎక్కి ఉంది. మన దేశం దురదృష్టం అది ఏమో గాని, మేలిమివంటి శాస్త్రజ్ఞులు ఇతర దేశాలకు ఎక్కుతున్నారు. ఇది దేశానికి శ్రేయస్కరమైన విషయం కాదు. ఈ లోపం ఎప్పుడు ఉన్నదో విశదంగా తెల్సుకొనని సమంగా, దేశం విజ్ఞానవిషయంగా అధోగతి పాలై పోతుంది

భారత ఆర్థిక వ్యవస్థ సత్వర పురోగమనం

భారతదేశం తన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకోవడానికి, పారిశ్రామికీకరణం త్వరితం చేయడానికి తీవ్రంగా ప్రయత్నాలు జరుపుతున్నది. తన ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్నిరంగాలలోను అందరి వారిగా. ప్రణాళికాబద్ధంగాను అభివృద్ధి కార్యక్రమాలను సంపూర్ణ ప్రజాస్వామ్య పరిస్థితులకు అనుగుణంగా ప్రారంభించింది. దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రణాళిక నిర్మాణం జరగడం ప్రధానంగా స్వాతంత్ర్యానంతరం. అంటే, విశేష సమీక్షణం నుంచి విమోచనం మాత్రమే కాక, ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడం కూడా. అలాంటి పరిస్థితులలో అలాటి పెద్దఎత్తున అలాటి ప్రయోగం తలపెట్టడం ఆధునిక చరిత్రలోనే అద్వితీయమైన విషయం. భారతదేశంలోనే, చరిత్రలో ఎప్పుడూ, అలాటి నక్సల్‌గ్రామ్యమైన ప్రశాంతమైన విస్తృతాత్మకమైన అభివృద్ధి జరుగలేదు. ఆర్థిక వ్యవస్థలు పెద్దఎత్తున పెట్టబడులు పెట్టబడ్డాయి. దాని ఫలితంగా ప్రతి ఆర్థికరంగంలోను—అనగా, పరిశ్రమలు, వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్లు, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, సంఘసంక్షేమం మొదలయిన రంగాలలో— అభివృద్ధి చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వచ్చే పంచవత్సరాలలో మహత్తరాభివృద్ధి సాధించడానికి స్థిరమయిన పునాదులు వేయబడ్డాయి.

పంచవర్ష ప్రణాళికలు

1951 లో భారతదేశంలో తొలి పంచవర్ష సాంఘికార్థికాభివృద్ధి ప్రణాళికను ప్రారంభించింది. ప్రణాళికలు అమలు పరచిన 15 సంవత్సరాలలోను ఏటా 3.8 శాతం చొప్పున మొత్తం 60 శాతం జాతీయాదాయం పెరిగింది. కాని, జాతీయాదాయంతో పాటు, జనాభా గూడా తీవ్రంగా పెరిగింది. 1951 నుంచి జనాభా ఏటా 2.5 శాతం ప్రకారం హెచ్చింది. అందువల్ల తలరాబడి స్థాయి ఆమేమన్నట్టు పెరగలేదు. నిజానికి సగటున సాలుసరి రాబడి 1950—51, 1964—65 ల మధ్య 2 శాతానికి తక్కువయింది. ఆయుఃప్రమాణం 31 సంవత్సరం నుంచి 50 కి పెరిగింది. మరణాలు కోట్ల మందికి పైగా ఉద్యోగాలు కల్పించబడ్డాయి.

వ్యవసాయరంగంలో అభివృద్ధి

వ్యవసాయోత్పత్తి బాగా పెరిగింది. వ్యవసాయోత్పత్తి సూచిక (194—50—100 ఆధారంగా) 1950—51 లో 96 నుంచి 1965—66 కు 158 అయింది. 1967—68 లో ఆహారధాన్యాల ఉత్పత్తి 95 మిలియను టన్నులు. కాని, స్వాతంత్ర్యోత్సవం సంవత్సరం మొదటి ఉత్పత్తి 50 మిలియనులు. నూనెగింజలు, చెరుకు, ప్రత్తి, జనుము, ఇతర వాణిజ్యపు పంటలు గూడ చాల బాగాఅభివృద్ధి అయ్యాయి.

పరిశ్రమల విస్తరణ

పరిశ్రమల రంగంలో విజయాలు అపూర్వమైనవి. పారిశ్రామికోత్పత్తి ఏటా 8.9 శాతం చొప్పున పెరుగుతూ, 1956—66 ల మధ్యన రెట్టింపయింది. మధ్య కొంత కాలం పరిశ్రమలలో తీర్యగ్గతి ఏర్పడినా, 1967—68 ఉత్తరార్థంలో పరిశ్రమల కొంత కోలుకున్నాయి. ఉక్కు పరిశ్రమ విస్తరణ మనిషికు హత్తుకునేట్టు వుంది. భిలాయ్, దుర్గాపూర్, రూర్కేలా, దుర్గాపూర్‌లలో వున్న మరియు ప్రభుత్వరంగ ఉక్కు కర్మాగారాలు రష్యా, బ్రిటన్, పశ్చిమజర్మనీల సహకారంతో నెలకొల్పబడ్డాయి. రెండు స్థానాలు ఉక్కు కర్మాగారాల ఉత్పత్తి శక్తి కూడా చాల పెరిగింది. ఉక్కు దిమ్మల ఉత్పత్తి ఏడు సంవత్సరాల క్రితం 10 లక్షల టన్నులు మాత్రమే వుండేది. ఇప్పుడు 63 లక్షల 50 వేల టన్నులు ఉత్పత్తి అవుతున్నది. బొకారోలో మరొక ఉక్కు కర్మాగారం ఉత్పత్తి ప్రారంభించడంతో 1968—69కి ఉక్కు దిమ్మల ఉత్పత్తి 75 లక్షల టన్నులకు పెరుగగలదని అంచనా వేయబడింది.

అల్యూమినియం ఉత్పత్తి కూడా బాగా పెరిగింది. 1950—51 లో నాలుగు వేల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయ్యేది. 1967—68కి లక్ష టన్నులు ఉత్పత్తి అవుతున్నది. ఉదయ పూరులో ఏటా 18,000 టన్నుల ఉత్పత్తి శక్తిగల మరొక యంత్రాగారం నెలకొల్పడంతోను, 20 వేల టన్నుల సాలుసరి ఉత్పత్తి శక్తితో అల్వాయేలో మరొక తుత్తునాగం యంత్రాగారం నెలకొల్పడంతోను ఆయుధేతర లోహాల, ఉత్పత్తి కూడా బాగా పెరిగింది.

1950—51 లో సుమారు 33 మిలియను టన్నులే వున్న బొగ్గు ఉత్పత్తి నేడు ఏటా 70 మిలియను టన్నులకు పెరిగింది. లోహాలను తయారు చేయడానికి అవసరమయిన బొగ్గు అందడం కోసం పెక్కు బొగ్గు పరిశుద్ధి కర్మాగారాలు నెలకొల్పబడ్డాయి. మరికొన్ని నెలకొల్పబడుతున్నాయి. ఈ విధంగా ఉక్కు తయారీకి మేలయిన బొగ్గు తయారు చేయబడుతున్నది. అంతేకాక తదనుబంధ పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వబడింది. దీనివల్ల వుత్పత్తి అవుతున్న ఉక్కు వినియోగమవుతుంది. మరికొన్ని అనుబంధ పరిశ్రమలు గూడ వస్తున్నాయి.

యంత్రాగార నిర్మాణ పరిశ్రమకు ప్రాధాన్యం

బొగ్గు విశేషంగా లభించడాన్ని బట్టి యంత్రాగార నిర్మాణ పరిశ్రమ తీవ్రంగా అభివృద్ధి పరచబడుతున్నది. భారతదేశం త్వరలో స్వావలంబితమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే, సుస్థిరమైన యంత్రాగార నిర్మాణ పరిశ్రమ అవసరం. అందువల్లనే జాతీయ ప్రణాళికలు ఈ రంగానికి ప్రాధాన్యమిచ్చాయి. ఈ విషయం అప్పుడే బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించబడింది. భారతదేశం లోగడ వస్త్ర పరిశ్రమ, పంచదార, సిమెంటు, పేపరు పరిశ్రమల కోసం యంత్ర సామగ్రిని దిగుమతి చేసుకొనేది. కాని, నేడు దేశం అన్నిరకాల పరిశ్రమలకు అవసరమైన యంత్రసామగ్రిని తయారు చేసుకొనే స్థితిలో వుంది. తక్కిన యంత్రపరికరాలను భారీ విద్యుత్పరికరాలను కూడా తయారు చేస్తున్నది. ఈ సామగ్రి 1951 లో రు. 40 మిలియనులు విలువ గలవి తయారు కాగా, 1961 కి 200 కోట్ల రూపాయల విలువ గలవి తయారయ్యాయి. ప్రస్తుతం ఉత్పత్తి రేటు 5001 కోట్ల రూపాయలు. 1970—71 కి ఈ ఉత్పత్తి విలువను దాదాపు 1700 కోట్లకు పెంచడానికి సమ్మతి ప్రయత్నాలు జరుపబడుతున్నాయి. విద్యుత్పరికరాలు, యంత్ర పరికరాలు ఇకమీద దిగుమతి చేసుకోవలసిన అవసరం లేదు. ఒకవేళ వున్నవాల కొద్దిపాటి. ఇలాటి వాటిలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఎల్. టి. స్విచ్‌గియర్లు, వ్యాపార తికటాలు, తక్కినవి, మోటార్లు, పంపులు, రోడ్ రోలర్లు, బట్టల మిల్లులు, చక్కెర మిల్లులు, సిమెంటు యంత్రాలు, పవర్ పంపులు, బాల్ బేరింగులు, టెలిఫోన్ పరికరాలు, టెలిప్రింటర్లు మొదలయిన వున్నాయి. ఉక్కు కర్మాగారానికి అవసరమైన యంత్రాలు, గని పరిశ్రమకు అవసరమైన యంత్రాలు, భారీ క్రేనులు, ఎక్స్‌కేటర్లు, క్వస్టర్లు, గ్రైండర్లు, వంటి ఇంజనీరింగు యంత్రపరికరాలు వుత్పత్తి గూడా ప్రారంభమయింది.

ఉప్పు నీళ్లతో వైవిధ్యం

భారతదేశం రవాణారంగంలో రకరకాల యంత్రపరికరాలను తయారు చేస్తున్నది— ఆవిరి, ఎలెక్ట్రిక్, డీసెల్ ఇంజన్లు, రైలు పెట్టెలు, వాగనులు, భారీమోటారుబస్సులు బస్సులు. పెక్కు యంత్రపరికరాల విషయంలోను, రవాణా పరికరాలలోను భారతదేశం దేశం అవసరాలను తీర్చుకోగలిగిన పరిస్థితి వుండడం మాత్రమే కాక విదేశీ మార్కెట్లకు పంపగల స్థితిలోనూ వుంది. ఎలెక్ట్రిక్ మోటార్లు, ఫాను, బట్టలు, ఎక్సైస్టర్లు, ఆస్బెస్టసస్సులు వంటి విద్యుత్పరికరాలు వంటకు పనుపయోగపడే టోస్టర్లు, వాషింగ్ మిషన్లు, రెఫ్రిజిరేటర్లు, రూమ్ కూలర్లు మొదలయినవి కూడా విశేషంగా తయారవుతున్నాయి. ఇవి విదేశాలకు కూడా పంపబడుతున్నాయి. 1947 కు ముందు ఉక్కు, ఇనుము పరిశ్రమ మినహాయిస్తే, ఇంజనీరింగ్ పరిశ్రమ నిజానికి లేనే చెప్పాలి. నేడు ఈ పరిశ్రమ దేశావసరాలను తీర్చడం మాత్రమే కాక విదేశాల అవసరాలను గూడా తీరుస్తున్నది. విదేశాలలో స్ట్రీల్‌స్ట్రక్చర్‌లు, ట్రాన్స్‌మిషన్ లైన్ టవర్లు, రైలు వాగనులు, ఉక్కు గొట్టాలు, ఉక్కు పోత యంత్రాలు, తీగలు, పరిశ్రమలకు [illegible] కమ్యూనికేషన్ పరికరాలు, మోటారు పరికరాలు, తికటాలు మొదలయినవి వాటికి కొనగోలుదారు. తరువు విశేషదరంలోనే బైసికిళ్లు, కుట్టు యంత్రాలు కాక—విదేశాలలో చాల గిరాకీ వుంది.

సిమెంటు వుత్పత్తి 1950—51లో 2.7 మిలియను టన్నులున్నది. 1967—68కి 11.5 మిలియను టన్నులకు హెచ్చింది. ప్రతిఏటా దాదాపు రెయి మిలియను టన్నుల కొత్త వుత్పాదనశక్తి పెరుగుతూ వచ్చింది. గాజు పరిశ్రమ చాల త్వరగా పెరుగుతున్నది. అద్దరికాల గాజులు, గాజుపరికరాలు తయారవుతున్నాయి. గాజు పలకలు, కళ్లేలు, గాజు దారాలు, బెల్టులు, ప్యాయింగ్ ప్లాస్టుల మొదలయినవన్నీ తయారవుతున్నాయి. పింగాణి పరిశ్రమ వుత్పత్తి ఏటా 750 వేల టన్నుల రిఫ్రాక్టరీలు 15 వేల టన్నుల హెచ్. టి. ఎల్. టి ఇన్సులేటర్లు, పారిశుద్ధ్యానికి సంబంధించిన పరికరాలు, మెరుగు పెంకు బిళ్లలు, గృహకరణాల గొట్టాలు మొదలయినవి వుత్పత్తి అవుతున్నాయి. ఇక కాయితం పరిశ్రమ ఏటా 600 వేల టన్నులకు పైగా కాతాల అట్టలు, 30 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ తయారవుతున్నాయి. రబ్బరు శ్రమలో మోటారు టైర్లు, గొట్టాలు, సైకిల్ టైర్లు, ట్యూబులు, పాదరక్షలు, ఫ్యాన్ బెల్టులు, హోస్టులు, రైల్వే సిగ్నలు, శస్త్రచికిత్సా పరికరాలు, స్టెర్ షీడింగ్ పరికరాలు మొదలయిన వాటిలో యంత్ర సంపూర్ణత సాధించబడింది. కెమికల్ ట్యూబులు పాదరక్షలు ఎంటివి విదేశీ విశేషంగా ఆదరం పొందుతున్నాయి.

రసాయనాలు, సంబంధ వస్తువులు

భారీ మూల రసద్రవ్యాల వుత్పత్తిలో మనదేశం విజయం సంపాదించింది. సోడాయాషు సుమారు 360 వేల టన్నుల మేర తయారు చేస్తూ, ఈ విషయంలో స్వయంసమృద్ధి సంపాదించింది. 18 సంవత్సరాల క్రితం కాస్టిక్‌సోడా, 12,000 టన్నులు వుత్పత్తి అయ్యేది. నేడు 2,60,000 టన్నుల ఉత్పత్తి అవుతున్నది. సంఘిక ద్రావణం వుత్పత్తి పరిమాణం పెరిగింది. అంటే 101 వేల టన్నుల నుంచి 775 వేల టన్నులకు పెరిగింది. రసాయనపు ఎరువుల వుత్పత్తి సాలుకు 550 వేల టన్నుల వుత్పత్తి అవుతున్నాయి. 18 సంవత్సరాల క్రితం ఈ ఎరువుల వుత్పత్తి 10 వేల టన్నులకు తక్కువగా వుండేది.

పెట్రోల్—రసాయన రంగంలో ఎటువంటి వుత్పత్తి ఆరంభమయింది. పెట్రోల్ వలన పెట్రోలు దిగుమతి చేసుకుంటున్న పెట్రోలియం అత్యవసర రసాయన వస్తువులు అన్నవి. ప్లాస్టిక్‌ల వుత్పత్తిలోను పనరాలు ముందుకు వెళ్లాయి. మూలపదార్థమైన రసాయన పదార్థాల వుత్పత్తికి అవసరమైన సౌకర్యమొదలే నాఫ్తా క్రాకర్ 1967 లో ప్రారంభమయింది. ఎసిటిలీన్, పెలియత్ లీన్ వుత్పత్తి కూడా ఎక్కువయింది. పెట్రోల్ రసాయన వస్తువుల వుత్పత్తి పెరగడంతో ఎసిటిక్ ప్రాపిలిక్ బెంజాయిన్, బుటాడీన్‌లను తయారు చేయడానికి రెండవ పెద్ద నాఫ్తా క్రాకర్ యంత్రాగారం 1968 ప్రారంభంలో వుత్పత్తి ప్రారంభించింది. పెట్రోల్ రసాయన యంత్రాగారం గుజరాత్ రాష్ట్రంలోని పెట్రోల్ శుద్ధికర్మాగారం వద్ద నెలకొల్పబడుతుంది. ఇది క్రిమి సంహారకాలు, ఆవుధాలు, ఆవుధాలు, ఆవుధయోగాలు, మిశ్రమ రబ్బరు, మిశ్రమ దారం పరిశ్రమలు బాగా పెరిగాయి.

దేశంలో ఎల్లు, కూరగాయలు విశేషంగా దొరకడం వల్ల ఆహార, ఫలాల నిలవ పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అవకాశం వుంది. పళ్లు, కూరగాయలు, నిలవ చేయడం, రసాలు, జాములు, ఊరగాయలు మొదలయినవి విశేషంగా తయారవుతున్నాయి. ఉడయవు ఫలాహారానికి వినియోగించే మిఠాయిలు, బిస్కట్లు, చాక్లెట్లు మొదలయినవి విదేశాలలో చాల ఆదరం పొందుతున్నాయి.

నూతన పరిశ్రమల పెరుగుదలతో పాటు అవాదిగా వస్తున్న బట్టల మిల్లులు, పట్టు జనపనార, తేయాకు, కాఫీ, పొగాకు, వస్త్రుల పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతున్నాయి. భారత వస్త్ర పరిశ్రమ కమర్ల సంఖ్య 17.25 మిలియనులు. ఏటా 92 కోట్ల కిలోగ్రాముల నూలుదారం 42 కోట్ల మీటర్ల బట్ట తయారవుతున్నాయి. చేనేత, మిల్లు రంగాలను రెండింటిని కలిపితే భారత దేశం వస్త్రపరిశ్రమలో మూడవది. భారత దేశం నూలుగడ్డలు ఎగుమతి చేయడంలో [illegible]

జనపనార నరుకును తయారు చేయడంలో భారతదేశానిది అగ్రస్థానం. ఏటా 116 మిలియన్ టన్నుల ఉత్పత్తి అవుతున్నది. ప్రస్తుత పెరిగిన జనపనార వస్తువులను విదేశాలు కోరుతుండటం వల్ల ఉత్పత్తి దీనిని మార్చి చేస్తున్నారు.

భారతదేశం తేయాకు ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలోది. ప్రపంచానికి తేయాకును ఎగుమతిచేయడంలోను భారతదేశ అగ్రస్థానం. జపానులకు కమ్మదనానికి పేరుపొందిన భారత్ కాఫీ వుత్పత్తి చాల ముందుకు వెళ్లుతున్నది. 1950—51లో రు 804 మిలియనుల విలువగల తేయాకు ఎగుమతి జరగా, 1957—68 కి 1802 మిలియను రూపాయల తేయాకు ఎగుమతి అయింది. కాఫీ ఎగుమతి 16 మిలియను రూపాయల నుంచి 182 మిలియను రూపాయలకు పెరిగింది. మిరియాలు, అల్లం, ఏలకులు వుత్పత్తి చేయడంలో అగ్రతాంబూలం భారత్‌దే. వీటిని ఎగుమతి చేయడంలోను అగ్రతాంబూలం భారత్‌దే. వీటి వుత్పత్తిని ఇంకా పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారత్ నమూనాలో పుట్టే చేపలు మొదలయిన ఆహార వస్తువుల వుత్పత్తి కూడా పెరుగుతున్నది. భారతదేశం ఏటా 1.4 మిలియను టన్నుల చేపలను వుత్పత్తి చేయడంవల్ల ప్రపంచంలో చేపల పరిశ్రమలో పెద్దగా వున్న దేశాలలో ఒకటయింది. ఉప్పుచేపలు, తాజా చేపలు, నూనెలో పెట్టిన చేపలు, డబ్బాలలో పెట్టిన చేపలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మనదేశపు రొయ్యలు అమెరికాలోను ఇతర పాశ్చాత్యదేశాలలోను విశేష ఆదరం పొందుతున్నాయి. చేపలు పట్టడానికి యంత్రాలతోవున్న పడవలు వాడడం సముద్ర మత్స్యపరిశ్రమలో ప్రధాన పక్షికం. దాదాపు 6800 ఇంజనులున్న పడవలు దేశంలో పని చేస్తున్నాయి.

పెట్రోలుపై పరిశీలన

పెట్రోలు కోసం చేసిన పరిశీలనవల్ల దేశం లోని పెక్కుచోట్ల పెట్రోలు కనుగొనడం జరిగింది. అస్సాం గుజరాత్‌లో కనుగొన్న పెద్ద స్థలాల నుంచి పెట్రోలు తీయబడుతున్నది. దేశంలో క్రూడ్ ఆయిల్ వుత్పత్తి ఏడాదికి 5.8 మిలియను టన్నులు. దేశంలో పెట్రోల్ శుద్ధిశక్తి కూడా చాల పెరిగింది. పెట్రోలియం వస్తువుల వుత్పత్తి 13.6 మిలియను టన్నుల స్థాయిని అందుకొంది.

విద్యుదుత్పత్తి

దేశంలో 1.83 మిలియను కిలోవాట్లవరకు వున్న విద్యుదుత్పత్తిశక్తి 1967—68కి 13.1 మిలియను కిలోవాట్లకు పెరిగింది. ఈ మేరకు ఇప్పటి విస్తరణ పథకాలు పూర్తయితే 1968—69కి 15.22 మిలియనుల కిలోవాట్లకు వుత్పత్తి శక్తి పెరుగుతుంది. తారాపూర్‌లోని తొలి అణు విద్యుచ్ఛక్తి కర్మాగారం 1968 ఆగస్టులో వుత్పత్తి ప్రారంభించి, మహారాష్ట్ర, గుజరాత్‌ల గ్రిడ్ సిస్టంలో భాగంగా పని చేస్తుంది.

రహదారి నిర్మాణం

1967—68 చివరకు భారతదేశానికి 1.89 మిలియను జి. ఆర్. టి. టన్నుల బరువుగల నౌకలు వుంటాయి. 1968—69లో ఇంతకుమించి బరువుగల నౌకల తయారీకి ప్రయత్నాలు జరుగుతాయి. అప్పటికి రెండు మిలియను టన్నులకు పెరుగుతుంది. దేశంలోని పెద్దరేవులు 1967—68లో 55.7 మిలియను టన్నుల సరుకును ఎగుమతి దిగుమతి చేసింది. 1967—68లో భారత రైల్వేలు దాదాపు 200 మిలియను టన్నుల సరుకును చేరవేశాయి.

భారీవ్యవసాయం

భారత ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలూ వుద్దేశపూర్వకంగాఅభివృద్ధి చేయబడుతున్నాయి. ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు, అనంతరాభివృద్ధికి తోడ్పడే పెద్ద పెట్టుబడులను గ్రహించుకోగలిగిన దశను అందుకుంది. 1968—69 వార్షిక ప్రణాళికలో అయింపులు రూపాయలు 23374 మిలియనులు. 1967—68 వార్షిక ప్రణాళికకు 22,460 మిలియనులు రూపాయలు కేటాయించబడ్డాయి. ఖర్చు 22,050మిలియను రూపాయలు. 1968—69కి ఆహారపు ధాన్యాల వుత్పత్తి 102 మిలియను టన్నులు, పత్తి ఉత్పత్తి 180 మిలియనుల కిలోగ్రాములు, 6.70ల మిలియనుల బేళ్లు, జనుము 6.9 మిలియను బేళ్లు, నూనెగింజలు 10 మిలియను టన్నులు అందుకోగలదని భావించబడుతున్నది. లోహాలు, రసాయన పదార్థాలు, రసాయనపు ఎరువులు, పరిశ్రమల యంత్ర పరికరాలు, భారీయంత్రపరికరాలు, పెట్రోలియం, పరిశుద్ధిచేసే భారీ రసాయనాలు, పెట్రోలు రసాయనాలు, ఖనిజాలు వీటికి పెటు జరిగే విశేషంగా వుండగలదు. 1968—69 లో ఉక్కు దిమ్మలు 7.5 మిలియను టన్నులు, తయారయిన ఉక్కు 5.5 మిలియను టన్నులు, అమ్మకానికి దాదాపు ఇనుము 1.3 మిలియను టన్నులు, అల్యూమినియం 110 వేల టన్నులు రాగి 9.5 వేల టన్నులు వుత్పత్తి కాగలదని అంచనా వేస్తున్నారు. నైట్రోజన్ రసాయనపు ఎరువుల వుత్పత్తి 600 వేల టన్నులకు పెరుగగలదు. వ్యాపారపు శకలాల వుత్పత్తి 35వేలు, రైల్వే వాగనులు 22 వేలు అందుకుంటుంది. సిమెంటు 12 మిలియను టన్నులకు అందుకుంటుంది. నిర్విరామ కృషి [illegible] పెటు బడులవల్లనైతేనేమి భారత ఆర్థిక వ్యవస్థ పెద్ద అడుగుముందుకు వేయబడుతుంది.

శ్రీమతి కెనెడి వివాహం

గ్రీక్ నౌకా సంస్థ యజమానితో

న్యూయార్క్, అక్టోబరు18: శ్రీమతి జాక్విలిన్ కెనెడి ఆర్నిస్టాటిల్ సోక్రేట్స్ ఒనాసిస్‌ను వివాహం చేసుకోనున్నట్టు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు. ఈ వివాహం కొద్దివారాలలో, బహుశ వచ్చేవారంలో జరగవచ్చునని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీమతి కెనెడి తల్లి శ్రీమతి హ్యూగ్రమన్ చెక్ క్లాస్ ఈ ప్రకటన చేశారు. అమెరికా అధ్యక్షుని భార్య హోదాలో శ్రీమతి కెనెడికి కార్యదర్శిగా ఉన్న మిస్ నాన్సీ టకర్‌కుమన్ ద్వారా శ్రీమతి కెనెడి తల్లి ఈ ప్రకటన చేశారు.

ఈ వివాహం ఒకవారం రోజులలోనే జరగవచ్చునని తాను భావిస్తున్నానని, అయితే ఎక్కడ జరుగుతుందో తనకు తెలియదని మిస్‌టకర్‌మన్ చెప్పారు.

క్రైస్తవ సంప్రదాయాలకు సన్నిహిత సంబంధులు కొందరికి ఈ ప్రకటన అశ్చర్యాన్ని కలిగించింది.

శ్రీనివాస్ కెనెడి కుటుంబానికి చాలా కాలంగా మిత్రుడు. ఆయన మధ్యధరా సముద్రంలోని తమ నౌకలో శ్రీమతి కెనెడికి ఆతిథ్యం ఇచ్చారు. కాని వారి ప్రేమ కేవలం ఆదర్శ ప్రాయమైనదేనని ఇంతవరకు అంతా భావించారు కాని వారి ఆంతర్యం తెలియలేదు.

శ్రీమతి కెనెడి వయస్సు 39 సంవత్సరాలు. ఈమె భర్త అయిన అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెనెడిని పదేళ్ల క్రితం హత్య చేశారు.

బ్రిటన్‌కు చెందిన లార్డ్ హర్నెల్‌ను శ్రీమతి కెనెడి వివాహమాడవచ్చునని యూరోపులో కొన్ని వదంతులు వ్యాపించాయి.

ఒనాసిస్ వయస్సు 62 ఏళ్లు. ఈతడు కోటీశ్వరుడు. ప్రపంచంలో గల అత్యంత ధనవంతులలో ఒకడు. ఈయన 1960 జులైలో తన భార్య తినావిడాకులు ఇచ్చింది. ఆమె మరో కోటీశ్వరుడు స్టాటరిస్ వివానోస్ కుమార్తె. విడాకులకు కూడా కారణాలు ఉన్నాయి.

చక్కెర ఫ్యాక్టరీలకు సప్లైచేసే చెరకు

ధర హెచ్చించవలసిన రాష్ట్ర ప్రభుత్వం పైముఖ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 18: ఈ ఏడు చక్కెర ఫ్యాక్టరీలకు సరఫరా చేసే చెరకు ధరను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేయక పోవచ్చునని తెలుస్తోంది.

గతంలో ఏడాది కేంద్ర ప్రభుత్వం చెరకు కనీస మద్దతు ధరను టన్నుకు రు 73 వంతున నిర్ణయించగా, రాష్ట్ర ప్రభుత్వం టన్నుకు రు 110 ధరను సిఫార్సు చేసింది. ఈ ఏడు చెరకు ఉత్పత్తి చాలా హెచ్చుగా ఉండవచ్చునని ఇక్కడి పరిశ్రమవేత్తలు అంటున్నారు.

ఈ ఏడాది లేవీ చక్కెర కోటాను సదిశాతం హెచ్చించారు. అంటే మొత్తం ఉత్పత్తి అయ్యే చక్కెరలో, లేవీ రేట్లకు 21 లక్షల టన్నుల మేరకు ప్రజలకు లభ్యం అవుతుంది. ఇందువల్ల స్వేచ్ఛా మార్కెట్‌లో పంచదార ధరకిందు తగ్గవచ్చు.

ఈ ఏడు దేశంలో మొత్తం 30 లక్షల టన్నుల చెరకు నిండవచ్చునని అంచనా, గత ఏడాది పంట 21 లక్షల టన్నులు మాత్రమే.

చండీఘర్‌కు రాష్ట్రపతి రాక

చండీఘర్, అక్టోబరు 18: రాష్ట్రపతి డాక్టర్

ఈనెల 12 న తేదీన ప్రారంభమయిన చిత్తూరుజిల్లా రచయితల సమావేశాలలో అతిథులను సన్మానిస్తున్న శ్రీ పాటూరి రామలింగారెడ్డి. వేదికపై అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు. ప్రారంభకులు శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు.

కవులు, కళాకారులు, రచయితల కర్తవ్యం

చిత్తూరుజిల్లా రచయితల మహాసభలలో ప్రసంగాల ప్రసంగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

చిత్తూరు, అక్టోబర్ 18 : "కవి, రచయిత, కళాకారుడు సమాజానికి పథ ప్రదర్శకుడు కాకపోయినా సమాజం ఆశించేదేదో ప్రతిబింబించే వాళ్ళు, సమాజం ఆశయాలను చిత్రించేవాడు, సమాజం ఆనందాన్ని అధిగమించ జేసేవాడు కావాలని, అధికారుల కీలుబొమ్మ కాకూడదని, కవి, రచయిత కేవలం వక్రోక్తితో భాషా చమత్కారంతో అలరించడం ప్రధానంగా పెట్టుకోక సామాజికతతో, గుండెల నుంచి వస్తున్న దానిని ఎదుటివాడి గుండెలో పాతుకొనేట్టు చెప్పగల శక్తి గలవాడు కావాల"ని శ్రీ పుట్టపర్తి నారాయణాచార్యులు ఈ 14 న జరిగిన చిత్తూరు జిల్లా రచయితల మహాసభల్లో పాల్గొన్న రచయితలు, కవులు, కళాకారులను ఉద్బోధించారు

చిత్తూరుజిల్లా రచయితల మహాసభ 14 ఉదయం 10.45 కు సుప్రసిద్ధ నాటకకారుడు శ్రీరామ విలాస సభాభవనంలో ప్రారంభం అయింది.

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఆస్వస్థత కారణంగా రాజాలవందన శ్రీ రాజా బొబ్బా రామకృష్ణం రాజుగారు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ పాటూరి రామలింగారెడ్డి ఆహ్వాన సంఘం పక్షాన అందరికీ స్వాగతం చెప్పారు. చిత్తూరు జిల్లా రచయితలు అప్పుడప్పుడు సమావేశం అవుతూనే ఉన్నా జిల్లా స్థాయిలో ఇటువంటి సభను ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి అని ఆయన అన్నారు

శ్రీ జయరాం "మా తెలుగు తల్లికి మల్లెపూ దండ" అనే ప్రార్థనాగీతము పాడిన తరువాత మహాసభ సమావేశకర్త శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రసంగిస్తూ, సాహిత్యంలో చిత్తూరు జిల్లా ప్రాశస్త్యాన్ని గురించి చెప్పారు శ్రీ అన్నమాచార్యులు వంటి పథకవితా పితామహులు చిత్తూరు జిల్లావారేనని, అముక్తమాల్యద రచించిన రాయలవారు నారాయణవరంలో జన్మించారని పదకవితకు పట్టాభిషేకం చేసిన సారంగపాణి కార్వేటినగరం వారని అన్నారు

ఈ రచయితలలో అన్నమాచార్యులు గారి సతీమణి తిమ్మక్క తొట్టతొలి రచయిత్రిగా పండితులు నిర్ణయించారని, తరికొండ వెంగమాంబ వాయల్పాడు తాలూకాలో జన్మించిన వారని ఆయన చెప్పారు.

ఆధునికులలో శ్రీయుతులు కట్టమంచి రామలింగారెడ్డి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, మహామహోపాధ్యాయ కపిస్థలం దేశికాచార్యులు, శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి వంటి ఉద్దండ పండితులు ఉన్నారన్నారు. కవులలో శ్రీ మదురాంతకం రాజారాం, శ్రీ వేణు ఉన్నారని చెప్పారు.

పత్రికల వారు, రేడియోవారు, అకాడమీ వారు జిల్లా రచయితలను ప్రోత్సహించాలని

మహాసభల అనంతర్గా వివరిస్తున్న మహాసభా కర్త శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు.

ఆయన కోరారు. శ్రీయుతులు రామకృష్ణం రాజుగారిని, నారాయణాచార్యులు గారిని సభికులకు పరిచయం చేస్తూ, శ్రీ నారాయణాచార్యులు వ్రాసిన 'ఫాజీ, 30 సంవత్సరాల క్రితం విద్యార్థులను, యువకులను కదిపిందన్నారు.

శ్రీ రామకృష్ణంరాజుగారు అధ్యక్షోపన్యాసంలో, కవితా రీతులను ప్రస్తావించి చందోబద్ధ కవితకు గేయ కవితకు వైరుధ్యం లేదని అన్నారు.

శ్రీ పి. నారాయణాచార్యులు గారు సభను ప్రారంభిస్తూ, నేడు మన సంఘంలో కవి, వేదాంతి నిస్పృహయ స్థితిలో ఉన్నారని, నిజంగా ఆతనిపై ఇతరులకు గౌరవం లేదని, కొందరు వారిని విదూషకులుగా గౌరవించమని భ్రాంతిపడి, వారిని, కొందామని యత్నిస్తున్నారని, దానికి కారణం నేటి కవులే నని అన్నారు.

ఆయన ఇంకా ఇలా చెప్పారు : "నేడు కవిత్వంలంత బాధ్యతా రహితమైన పని మరొకటి లేదు. ఏ విషయాన్ని గూర్చి అయిన మాట్లాడాలి. అంటే కొంత పరిశ్రమ చేయవలసి ఉంటుంది. పుస్తకాలు చదవవలసి ఉంటుంది. కవికి ఈ బాధ్యత ఏమీలేదు. నేటి కవికి అందఛందం, బ్రహ్మాండాలన్నీ విషయాలే. ఇవారికి తెలియనివి కూడా వ్రాసేస్తారు. ఇలియా ఎహరన్‌బర్గు 'ధ' అనే నవల వ్రాసిన తరువాత పదినంవత్సరాల వరకు వేరే వ్రాయకపోతే ఎవరో అడిగారట ఎందుకని వ్రాయలేదని. 'ఇంకా ప్రసవ వేదన పడుతున్నాను' అని ఆయన సమాధానం చెప్పాడట. వీరి రచనా ప్రపంచం అంతా నూరు విధాలుగా చిలిపోయి ఉంది. (1) సాంప్రదాయ వాదులు (2) పాత సాంప్రదాయాన్ని అంతా సమూలంగా నాశనం చేయాలనేవారు (3) ఎటూ కాకుండా కొట్టుమిట్టాడుతూ వుండేవారు.

సాంప్రదాయవాదులు ఆనంద వర్ధనుడు, వక్రోక్తికారుడు అంటూ వారికి తెలియని కీర్తిశేషుల పేర్లను ఏకరువు పెడతారు. రెండవ వారు పాతది అంతా తప్పు అంటూ రిగింబర కవిత్వం వంటి ఎవరికీ అర్థంకానిది వ్రాస్తారు. ఈ రెంటికీ చెడిన రేవులు అయోమయావస్థలో ఉన్నారు.

నిజానికి ఏదీ నిలవదు. భావకవిత్వం తరువాత మన తెలుగు కవిత్వంలో 'క్యూబిజం—నక్షత్రిజం' వంటివన్నీ వచ్చాయి. అన్నీ మరుగు అయిపోతున్నాయి. రామాయణం, భారతం వంటివి కూడా యుగధర్మంగా నిలవవు. సాంప్రదాయవాదుల కాళ్ళ క్రిందనే నేల కదులుతున్నది. 30 సంవత్సరాల వాదు నీచమని అనుకున్న పదకవిత్వం నేడు శిరోధార్యం అవుతున్నది.

సమాజం శిలకాదు. అనుక్షణం మారుతోంది. కులాల పేర కట్టిన పేకమేడలు కూలినట్లే సౌందర్యావేషణలోను సాంప్రదాయం కూలిపోతోంది. ఆలించి వ్రాసిన కవి మాత్రమే నిలుస్తాడు. సంఘానికి, సామాన్యుని కామనకు, ఆదేశమునకు ప్రతివిధిగా వున్నవారే నిలుస్తారు. వాళ్ళని అధికారులు కొనలేరు.

ప్రజలు అప్పుడు మహాత్యాగాలు చేసిన ప్రజలు జ్ఞాపకము వస్తారు. ప్రొడ వీరరాయలు ఆస్థానంలో ఒక గొప్ప ఇంజినీరు ఉండేవారు. అతను బీజాపూరు ఆస్థానానికి వెళ్ళిపోయాడు. అతడు రాజకీయ రహస్యాలు తెలుపుతాడేమోనని అనుమానించి అతని భార్యనూ పిలిపించి పాడిని చంపివేసింది. భర్త అనే సంకోచం లేకుండా మాలికాఫర్ దండయాత్ర

(మిగతా నేడు కాలంలో)

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ.7_00 మ. 1_50, సా. 7_00 ఇంగ్లీషులో వార్తలు. ఉ 6_40. 8 00 మ. 1.30, సా. 6 00 రా 8_00

అక్టోబర్ 20, ఆదివారం

హైదరాబాద్

(405.4 మీటర్లు)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తిరంజని 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.45 స్తుతిమాల 7.55 మాక్తిముక్తావళి 8.30 భజన్.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 రంగస్థల్ 1.40 చిత్రసీమ 2.00 చిత్రసీమ 2.15 బాల వినోదం 3.00 బాంధవ్యాలు—సంక్షిప్త శబ్దచిత్రం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 వ్యాపారయిక నిషయాలు 7.15 జాతీయ సమైక్యతా దినోత్సవం—ప్రసంగం 7.30 చిత్రసీమ 7.45 దక్షిణాది కీర్తనలు 8.15 భారత సంస్కృతి సమైక్యం, వాస్తు శిల్పకళలు—ప్రసంగం 8.25 ఈ హామవు పాటలు 8.30 మీరు కోరిన పాటలు 9.30 ఆర్.కె శ్రీకంటన్ 10.40 జనగణమన.

హైదరాబాద్ ౨

కడప (333.3 మీటర్లు)
విశాఖపట్నం (322.6 మీటర్లు)
సా. 5.55 నుండి రా. 10.40 వరకు

(283 మీ)

మ. 2.00 చిత్రపద్దే 2.20 సుగుణ సంగీత్ 2.30 బచ్చోకేలియే 1.00 నర్గం

రా. 8.40 శాస్త్రీయ సంగీత్ 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 మాక్తిముక్తావళి 6.50 పాలం పనులు 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7.30 అమరవాణి 7.45 హిందీ పాటలు 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 యువభారతి 3.00 బాంధవ్యాలు—సంక్షిప్త శబ్దచిత్రం.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 సరకారుల పథ 6.45 జాతీయ సమైక్యతా దినోత్సవం—ప్రసంగం 7.15 పండుసీమలు 8.00 చిత్రతరంగిణి 8.30 ఎ.పి.ఎస్. కృష్ణారావు 10.35 జనగణమన.

మద్రాసు

(416.7 మీటర్లు)

ఉ. 6.00 వందేమాతరం 6.05 తుది పొద్దుగల్ 6.55 అరుల్‌వాక్కు 6.45 పక్షుపల్ వాయ్‌మొళి 6.50 వేణువు 7.30 చిత్రగానం 8.00 మెల్లిపై 8.15 గాత్రం 11.55 ప్రాంతీయ వార్తలు

మ. 12.00 పి.ఎస్. సరస్వతీరాం 12.30 జూక్యాంతి 1.00 వీణ 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం 3.00 మీరు కోరిన పాటలు 3.30 నాటక 4.30 గాత్రం

సా. 5.30 చిత్రగానం 6.00 సరాసరి సంగీతం 6.05 ప్రాంతీయ సెయిదిగల్ 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 7.30 వ్యవసాయదారులకు 8.00 పి. ఎస్. సరస్వతీరాం 8.30 లూసకము 9.15 ప్రసంగం 9.30 భక్తరామదాస్ 10.30 వీణ 11.00 జనగణమన.

పరిషెళ్ళలో ముక్కారు పంటలు

సస్పెన్సులోదాన పరిషెల్లా కలెక్టరు పరిశీలన

గణపవరం, అక్టోబర్ 18 : గణపవరం బ్యాంకులోని ముక్కారు పంటలు పండిస్తున్న పరిషెళ్ళ గ్రామాన్ని జిల్లా కలెక్టరు శ్రీ కె. సుబ్రహ్మణ్యం ఇటీవల సందర్శించారు. రైతుల సాధక బాధకాలను విని అధికారులకు వారికి తోడ్పడవలసిందని అవసరమైన ఉత్తర్వులు ఇచ్చారు.

ముక్కారు పంటలలో అధికంగా పండించిన రైతుకు మొదటి బహుమతి వేలు రూపాయలు, రెండవ బహుమతి రు. 750 లు ఇస్తారని కలెక్టరు అన్నారు. వ్యవసాయ విస్తరణ సిబ్బందికి కూడా రు. 200 బహుమతి ఇస్తారు.

సుధ్యంతరం పంటకు తెగులు ఎక్కువగా తగిలే అవకాశం ఉన్నందున తెగుళ్ళ నివారణ మందును తగినంతగా చెప్పించి నిలవ ఉంచవలసిందిగా వ్యవసాయ విస్తరణాధికారికి కలెక్టరు చెప్పారు.

1968—69 ఖరీఫ్ పంట కాలంలో ముక్కారు పంటలు పండించే కార్యక్రమాన్ని పరిషెళ్ళ గ్రామంలో చేబూనారు. ఎం.టి.యు—20 మొదటి పైరుగా వేశారు. సెప్టెంబరు ఆఖరువారంలో మహానూలు వేశారు. రెండవ పంటగా ఐ.ఆర్. 8 వేస్తున్నారు. నారుమళ్ళ పోశారు. అక్టోబరు రెండవ వారం చివరకు నాట్లు పూర్తి అవుతాయి. మూడవ పైరు 69 ఫిబ్రవరిలో వేస్తారు.

జట్లపాలెం, జిల్లకాకినాడలలో ఎక్కువ పంటలు పండించవలసిందిగా కలెక్టరు కోరారు.

ప్రాజెక్టు అధికారి శ్రీ ఆర్. వెంకటరత్నం శ్రీయుతులు ఎ. వెంకటేశ్వరరావు, వి. భాస్కరరావు, పి. అప్పారావురెడ్డి, గణపవరం సమితి అధ్యక్షులు శ్రీ జె. వెంకట్రామయ్య బి.డి.ఒ. శ్రీ టి. రామానుజస్వామిలు కలెక్టరు వెంట ఉన్నారు.

గేవ కాలం తరువాయి

తరువాత శ్రీరంగం దేవాలయం ధ్వంసం అయినప్పుడు దానిని ఉద్ధరించడానికి సింగప్పయ్యన్ అనే అర్చకుడు, మాణిక్యాంబ అనే దేవదాసి మహమ్మదీయ మతం స్వీకరించి, వారి అనుపూర్వులు తెలుసుకొని బుక్కదేవరాయలుకుమారుడు కంపన దండయాత్రకు వచ్చినప్పుడు ఆ రహస్యాలను వారికి చేరవేసే దేవాలయ పునరుద్ధరణను తోడ్పడ్డారు. ఆ తరువాత వారుదేవాలయంగోపురంనుంచి దూకి ప్రాణాలు త్యాగం చేశారు. ఇటువంటివి మన చరిత్రలో ఎన్నో సంఘటనలు ఉన్నాయి. అటువంటి రచనలకు కథావస్తువు కావాలి.

ప్రజాస్వామ్య భావనలను, ఆదేశాలను, ఆశయాలను ప్రతిబింబించే కవి, అధికారులకు కీలుబొమ్మకాని కవి శాశ్వతంగా ఉంటూ వస్తారు.

శ్రీ రామకృష్ణంరాజు స్థానిక అడ్వకేట్ శ్రీ వి. రఘునాథరెడ్డి రచించిన "పల్లెపదము" కావ్యాన్ని ఆవిష్కరించారు. శ్రీ నారాయణాచార్యులుగారిని శాలువతో గౌరవించారు. శ్రీ నారాయణాచార్యులు గారు చెప్పిన భావాలతో ఏకీభవిస్తూ పూర్వం బూదాలు లెవగిరి లోనుంచి కవులు ఉన్నారన్నారు.

శ్రీ నేమ్ పండిత సమర్పణలో ఉదయం సమావేశం ముగిసింది. ఈ సమావేశపు వివరాలు సుమారు 2 ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారితో సహా సభ్యులు శ్రీ కె. ఎస్. కోటయ్యరామయ్య సుమారు వారు ఉన్నారు. సుమారు పంచ పండితులు వచ్చారు. సుమారు పంచ కవులు శ్రీ రాజమిలాన సభా ప్రాంగణాన్ని మనోజ్ఞంగా అలంకరించారు. వారు అంతా వేదికలతో నిండిపోయింది.

పుష్కరములు ప్రారంభమైన 4 రోజులుగా రోజూ సుమారు 2 వేలమంది ఈ క్షేత్రంలో స్నానం చేశారు. మేము 5 వ రోజు సుమారు 6 వేలమంది స్నానం చేశారు. పుష్కరాల ఏర్పాటులో ఎక్కువ మంది ఎన్నో సూచనలు ఉన్నాయి.

యాత్రికుల సౌకర్యార్థమై స్థానిక సంస్థలు అధ్యక్షులు, సిబ్బంది, గ్రామవారికాలు రోడ్డువేసి ఏర్పాట్లు, లంచోలు ఏర్పాట్లు గ్రామస్థులు అదరాభిమానాలు ప్రకటించినదిగా ఉన్నవి.

సీతానగరంలో లక్ష యాత్రికులు పుష్కర స్నానం

గుంటూరు, అక్టోబరు 18 : గన్న సీతానగరంవద్ద ఒక లక్ష మంది, అమరావతిలో 20 వేలమంది పవిత్రకృష్ణా నది జలాలలో పుష్కర స్నానం చేశారు. పితృదేవతలకు తర్పణాలు వదిలారు.

సీతానగరం వద్ద రోజు రోజుకు యాత్రికుల సంఖ్య పెరుగుతున్నది. యాత్రికులకు సకల సదుపాయాలు చేయడానికి అధికారులు కట్టుదిట్టమైన భద్రతలను తీసుకున్నారు. 310 మంది పోలీసులు, 124 మంది హోంగార్డులు, 150 మంది స్కౌట్సులోపాటు తదితర ప్రభుత్వ సిబ్బంది అప్రమత్తతతో పుష్కరఘాటులవద్ద పని చేస్తున్నారు. ఈ సిబ్బంది ఇంతవరకు నీటిలో కొట్టుకుపోతున్న ఇద్దరు వ్యక్తులను రక్షించారు. తప్పిపోయిన ఇద్దరు పిల్లలను వారి సంరక్షకులకు అప్పగించారు. సీతానగరంలో జనసంబంధశాఖ వారు ఏర్పాటు చేసిన ప్రదర్శన యాత్రికులను విశేషంగా ఆకర్షిస్తోంది. రోజూ 10 వేల మంది ప్రదర్శనను తిలకిస్తున్నారు. జనసంబంధశాఖవారు నిత్యం ఫిలిం ప్రదర్శన, బుర్రకథలు ఏర్పాటు చేశారు.

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎమ్. వెంకటరత్నం, జిల్లా రెవిన్యూఅధికారి శ్రీ ఎస్. పి. సుబ్రహ్మణ్యం, పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. పానుమంతరాయుడు ఈ వేళ సీతానగరం వెళ్ళి పుష్కర ఏర్పాట్లను తనిఖీ చేశారు. యాత్రికులు స్నానాలు చేసేటప్పుడు ఎట్టి ప్రమాదానికి గురికాకుండా చర్యలు తీసుకున్నారు.

పుష్కరం ఏర్పాట్ల గురించి ఆకాశవాణి వారు అధికార, అనధికారుల అభిప్రాయాలను రికార్డు చేశారు. శాసనసభ్యులు శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్య పుష్కర ఏర్పాట్ల పై సంతృప్తి వ్యక్తపరిచారు. అమరావతిలో కూడా అధికారులు ఇదే విధంగా భద్రతా చర్యలు తీసుకున్నారు. తాడికొండ బి. డి. ఒ. శ్రీ సి. అప్పారావు పుష్కర ఏర్పాట్లు చేయించారు. అన్నాయోయజనసంబంధశాఖ అధికారి శ్రీ ఎస్. గోపాలకృష్ణమూర్తి ప్రదర్శన ఏర్పాటుచేశారు.

కేంద్ర సిబ్బంది ఊరేగింపు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల సమ్మె జరిపిన ఉద్యోగులపై జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, సమ్మె జరగకుండా చేసిన అర్హతనిస్తామని చెప్పినందుకు అని కోరుతూ సోమవారం సుమారు 4 వేల మందికేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పూరేగింపు జరిపారు.

తోట్లవల్లూరు రేవులో ఏర్పాట్లు

తోట్లవల్లూరు, అక్టోబరు 18: తోట్లవల్లూరు గ్రామ కృష్ణ నది పిలో అంచుల పిలకు కాళ్ళు, బండ్లు, మోటరు వాహనముల రాకపోకలకు వీలుగా ఉంది. స్నానమునేయు రేవు తోలు లే కాకుండా విశాలంగాఉంది. పుష్కరకర్మలు,పితృశార్థములునిర్వర్తించుకొను చకు బహిరంగప్రదేశంపరిశుభ్రపరచి నది కలుపు పర్యములపకలు పెంచలేదు, శుభ్రంది లేకుండా రెండు పాకలు, పందిరి వేయబడినాయి. స్నానాతరము స్త్రీలు దుస్తులు మార్చుకొనడానికి మరుగు ఏర్పాటు చేయబడింది. మరుగుదొడ్లు కట్టబడినవి. కాళ్ళు, బండ్లకు నిలువుకొనుటకు వేరు వేరు స్థలాలు ఏర్పాటు చేశారు.

నది ఒడ్డున విద్యుద్దీపములు అమర్చారు. ప్రమాద నివారణకు చదవలు కలవు. కృష్ణ

TELE FUNKEN

రేడియో ద్విపాత్రాభినయం!

ఇదిగో పోర్టబుల్, ఇప్పుడే టేబిల్ మోడల్



టెలిఫంకన్ ఫంక్ అంటూ అయలూ, కెండింటి తో రేడియో, మీరు పరిపరాలు మార్చిన వెంటనే, తదనుగుణంగా వెంటనే తన రూపాలేంటి మార్చుకోగలదు.

టెలిఫంకన్ ఎన్ని పేర్లు లక్షణాలను కలిగియున్నదో చూడండి. మూడు వేవ్ బ్యాండ్‌లు, 10 ట్రాన్సిస్టర్లు, మరియు రైడోర్ట్ సులువుగా పెట్టుటకు వీలుగా ఒత్తుడు బటన్ వేవ్ బ్యాండ్ పెట్టేస్తుంది. లోన పరికరములను వీలుగా ఫ్రంట్ ప్యానెల్ స్విచ్. తనకి లోగంలోని రయిట్ ఏర్పాటు నలవ చేసిన పోర్టబుల్‌గా మరియు టేబిల్ మోడల్‌గా కాని వాడుకొనే వస్తువు. పుష్టమైన ధ్వని ప్రసారానికి లోపలిభాగ పెలిస్కోపిక్ ఎయిరియల్ కలదు. దృష్టమైన పారిశ్రామికవేత్తగయిన ఆకర్షణీయంగా తీర్చిదిద్దబడిన కేబినెట్ మరి దానిని పేపబడ్డకొన మీరు సులభమైనంగా సరిదిద్దగలిగినంత తేలిక.

అంతటి ఆనందం మా. కేవలం మాత్రమే ఎత్తైన వస్తువులతో కూడా (స్థానిక వస్తువుల ఆదనం).

టెలిఫంకన్ రేడియో యొక్క శబ్దం సుమధురం—ఇదే దీని రహస్యం!

టెలిఫంకన్ ఇండియా లిమిటెడ్ జి—4, ఎస్.డి.ఎస్.ఇ. పార్టు 1, న్యూ ఢిల్లీ—3. Bensons 0488 A TEL

ముచ్చటైన చిరునవ్వును రక్షణ అవసరం..

సిగ్నల్‌తో మీ నోరును క్రిముల బారి నుండి పూర్తిగా రక్షించుకోండి

ఆ ఎట్టి చారలలో క్రిమినిరోధక హెక్సాక్లోరోఫీన్ గలదు

సిగ్నల్ యందలి ఎట్టిచారల నిదర్శనం, దానిలో ఏంటిసెప్టిక్ పదార్థం—క్రిమి నిరోధక హెక్సాక్లోరోఫీన్ గలదని అవే మీకు గుర్తు. మీ చిరునవ్వును మందగించనుండా కాపాడుకోండి. సిగ్నల్‌తో మీ నోరును క్రిముల బారినుండి పూర్తిగా రక్షించుకోండి. దాని తాజా రుచిని, అతిశుభ్రతను. మీరు ఆనందంగా ఉన్నపుడుకు...అది మీ పళ్లను ఆరోగ్యంగా, మీ నోరును పూర్తిగా పరిశుభ్రంగాను తాజాగాను ఉంచుతుంది. సిగ్నల్ మీకిస్తు ఆరోగ్యవంతమైన చిరునవ్వు.



ఇది ఒక్కటే టూత్‌పేస్టు మీరు చూడగలిగే ఏంటిసెప్టిక్ పదార్థము గలది.

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారి విశిష్టమైన ఉత్పత్తి

Dentas-SG. 5-150 TL

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 42

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 18th November, 1968 (2nd December, 1968 for applicants from abroad and for those in the Andamans & Nicobar, Laccadive, Minicoy and Amindivi Islands). Treasury receipts not acceptable.

Post at S. No. 8 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 3, 4, 5 and 7 temporary but likely to be retained on permanent basis. Post at S. No. 1 temporary but likely to continue indefinitely. Posts at S. Nos. 2 and 6 temporary but likely to continue.

Posts at S. Nos. 2 and 5 reserved for Scheduled Castes candidates if such suitable candidates available, otherwise to be treated as unreserved.

1. One Director General, Factory Advice Service & Labour Institutes, Ministry of Labour, Employment & Rehabilitation. Pay Rs. 2000—125—2250. Age 50 years and below. Qualifications essential (i) Degree in Engineering or Master's degree in Science of a recognised university or equivalent. (ii) About fifteen years' experience of which about seven years should be in a responsible administrative position in an organisation concerned with training, education and research in safety and health, productivity and allied matters like job analysis and work study and other human problems of industry such as work physiology and industrial psychology. (iii) Experience of running of management training courses and management consultancy services.

2. One Assistant Professor in Mechanical Engineering (Experimental Stress Analysis), Delhi College of Engineering, Delhi. Pay Rs. 700—40—1100—50/2—1250. Age 45 years and below. Qualifications essential (i) Bachelor's degree in Mechanical Engineering/Applied Mech. Aeronautical/Civil Engineering of a recognised university or equivalent. (ii) About five years' professional or research and teaching experience in experimental stress analysis. OR (i) A post-graduate degree in Mechanical Engineering/Applied Mech. Aeronautical Engineering/Civil Engineering with a thesis/dissertation in experimental stress analysis (including photo elasticity). (ii) About two years' teaching experience in the subject of experimental stress analysis.

3. One Lecturer in Electronics, Apprentice Training School, E.M.E. Bhopal, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Electronics Engineering of a recognised university or equivalent. (ii) About one year's teaching experience at degree level or research work or practical experience.

4. One Lecturer in Mechanical Engineering, Apprentice Training School, E.M.E. Bhopal, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) Same as (ii) in item 3 above.

5. One Lecturer in Automobile Engineering, Apprentice Training School, E.M.E. Bhopal, Ministry of Defence. Pay Rs. 400—400—450—30—600—35—670—EB—35—950. Age 40 years and below. Qualifications essential (i) Degree in Mechanical Engineering with Automobile Engineering as one of the subjects of a recognised university or equivalent. (ii) One year's teaching experience at degree level or research work or practical experience.

6. One Senior Investigator, Department of Social Welfare. Pay Rs. 325—15—475—EB—20—575. Age 30 years and below. Qualifications essential (i) Master's degree in Social Work, Economics, Sociology or Social Anthropology with specialisation in research and statistics. (ii) About two years' experience of participation in surveys/research in the field of social welfare, including analysis of data and preparation of reports.

7. One Psychologist, Mental Hospital, Government of Goa, Daman & Diu. Pay Rs. 325—25—500—30—590—EB—30—800. Age 35 years and below. Qualifications essential (i) Second class Master's degree in Psychology of a recognised university. (ii) Post-graduate diploma in Clinical Psychology or diploma in Guidance Psychology. (iii) Experience in clinical set up, i.e., child guidance clinic or mental hygiene clinic of three years.

8. One Assistant Engineer (Radio), Department of Lighthouses & Lightships, Ministry of Transport & Shipping. Pay Rs. 350—25—500—30—590—EB—30—800—EB—30—830—35—900. Age 30 years and below. Qualifications essential (i) Degree in Telecommunication Engineering/Electrical Engineering with Radio Communication as a special subject of a recognised university. (ii) About one year's experience in the wireless field including installation and maintenance of wireless transmitters, receivers, automatic relay systems. OR (i) Diploma in Electrical Engineering with Telecommunications as a special subject of a recognised institution. (ii) About seven years' practical experience in the wireless field including installation and maintenance of wireless transmitters, receivers, automatic relay systems.

davp 560(30)/68

బాహిరాన్ని పైబ్బను కృంబోన్స, నయం చేస్తుంది
ప్రాణవిరుద్ధ లేకుండా, క్రొత్త విధంగా
దురదను పోగొట్టి, నొప్పిని నివారిస్తుంది

న్యూయార్కు — మొట్టమొదటిసారిగా, వైద్య శాస్త్రజ్ఞులు స్పష్టపరచే అద్భుతపదార్థమొకటి కనుగొన్నారు. జబ్బు తీవ్రస్థితిలో ఉంటేనే తప్ప ప్రాణవిరుద్ధ లేకుండ పైబ్బను కృంబంపజేసి, దురదను అపి నొప్పిని నివారించే అద్భుత శక్తి యీ పదార్థంలో ఉంది.

పెద్దలం పరిశీలన క్రింద జరిగిన పరిశోధనలు ఈ విషయాన్ని నిరూపించింది—నొప్పి, తీవ్ర వెంటనే ఆగిపోతుందని, బాధపడుతూ నెమ్మదిగా తగ్గుముఖం కలుగ జేస్తూ, ఈ పదార్థము పైబ్బను కృంబంపజేసి, నయం చేసింది.

అత్యద్భుత విషయమేమంటే, 10 నుండి 20 తక్కువ మోతాదులో బాధపడిన వారిలో మంచి ఫలితం కనిపించింది.

ఇందులో రహస్యమేమంటే, ఇమ్యూనోజైన్ అనే స్టెరాయిడ్ పదార్థము-ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఒక పరిశోధనాలయము జాగ్రత్త కనుగొన్నది, ఈ పదార్థమే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అన్ని పైబ్బలు కృంబంపజేసే ఔషధాలలో ప్రముఖ అంశ కల్గివున్నది.

పైబ్బను కృంబంపజేయడమేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా బాధపడుతున్న కష్టం శీఘ్రంగా నష్టపరుస్తుంది. జబ్బును శాశ్వతంగా నివారించివేస్తుంది, దురదను అపేస్తుంది. ప్రపంచవ్యాప్తంగా, అప్లికేషనుకొరకు, 30 గ్రాములు, 50 గ్రాముల ట్యూబులలో అన్ని మందుల దుకాణాలలోనే దొరుకుతుంది.

మరిన్నివిషయాలు గురించి వివరాలు తెలిసే వ్రాతపూర్వక పూర్వక ఉచితంగా దొరుకుతుంది. రిజిస్టరు చేయబడిన ట్రేడ్ మార్కు

ఇమ్యూనోజైన్ అండ్ కంపెనీ లిమిటెడ్, పోస్టు బాక్సు 10133, కోలాబా-1 బి ఆర్

ఇమ్యూనోజైన్ ట్రేడ్ మార్కు

IM-PH YL

ఇంకాప్స్ అంటే

IMPCOPS

పరిశుద్ధమైన ఆయుర్వేద,
సిద్ధ, యునాని మందు అనేది నిశ్చయము.

తయారు చేసినవారు: ది ఇండియన్ మెడికల్ ప్రెస్టిజ్ సర్వీస్, కో ఆపరేటివ్ ఫార్మసీ అండ్ స్టోర్స్ లిమిటెడ్ లాల్టిక్ థర్డ్ రోడ్, అడయార్, మద్రాస్-20.

రీజనల్ ఆఫీసు: తాడేపల్లి పోస్టు, గుంటూరు డిస్ట్రిక్ట్, ఆంధ్రప్రదేశ్.

సేల్స్ డిపోలు: 20/320A, పెద్దిబొట్లవారి స్ట్రీట్, గవర్నర్ పేట, విజయవాడ 2. పోస్ట్ నం. 6285 ■ 19, సైట్ హౌస్ బిల్డింగ్స్, వీరేశలింగం రోడ్, హైదరాబాదు.27 ■ 27, కాపు సోక్కేశ్వరుడు స్ట్రీట్, మల్లికాపేట, బెంగుళూరు-2. (సైదాపేట్ పైట్) ■ 48, పాత మసీదు స్ట్రీట్, మదురై P.O. ■ 4/186, మౌంట్ రోడ్, మద్రాస్-2, ఫోన్ నం. 86520

కాపుదేసు వద్ద మరియు ప్రముఖ మందుల వ్యాపారుల వద్ద కూడ దొరుకును

IMP-527M TEL

ఈ సంవత్సరము ఇంకాప్సుయొక్క ఇరవైయిదవ వార్షిక సేవ

కొత్త

ఉషా

షో రూమ్
రాణిగంజ్ క్రాసింగ్, సికిందరాబాద్
మీరు
ఉషా కుట్టు మిషనులు | పంకాలు
అనేక రకములలో
నచ్చినది యెన్నుకొనేట్లు
ప్రదర్శించుచున్నారు.



మీరు ఉషా కొనండి. అంతకంటే మంచిది కోనలేరు.

రోజువారికి
షర్టులు
జనసమ్మతమైన
ధరలకు

ఏస్ రూ. 9.98 నూలు
ఛాయిస్ రూ. 13.98 సున్నితమైననూలు
కాక్టెల్ రూ. 32.98 టెర్రీకాటన్
ప్రైమా రూ. 44.98 జల్లిన 'వినాలిన్'

పైన సూచింపబడిన ధరలు అర్థచేతులకు. అమ్మకపు పన్నులోచేరి. అదనపు ధరకు. పూర్తిచేతులవి లభిస్తాయి.



వినార్ సెడెన్ స్టికర్
విశిష్టతకు నాగరికతకు మార్గదర్శకులు

వినార్ లిమిటెడ్, కలకత్తా 16.

V 4404-H



17 వ తేదీ ఉదయం తులా సంక్రమణం సమయంలో పుష్కరిస్నానంకోసం, మున్సిపల్ ఆఫీసువద్ద కృష్ణమెయిన్ ఛానెల్ పై వంతెనమీదుగా పుష్కర ఘట్టానికి వెడుతున్న అశేషయాత్రిక సమూహం

హాకీలో స్పెయిన్‌పై భారత్ గెలుపు

మెక్సికోసిటీ, అక్టోబర్ 18 : ప్రపంచ హాకీ ఛాంపియన్‌షిప్‌ను నిలుపుకోడానికి రోజుకు చే ఎంతో తీవ్రంగా పోరాడుతున్న భారత్ నిన్న 'ఏ' గ్రూప్ లో జరిగిన పోటీలో స్పెయిన్‌పై 1—0 గోలుతేడాతో గెలుపొందినది. కాగా 'బి' గ్రూప్‌లో పాకిస్తాన్ అర్జెంటీనాను 5—0 గోలుతేడాతో వోడించి.

భారత జట్టులోని లెఫ్ట్‌బాక్ స్థానంలో వున్న ప్రీతిపాల్‌సింగ్ నిన్న ప్రథమార్థంలో షార్ట్‌కార్నర్ గోలు సాధించాడు. నిన్నటి పోటీలో గెలుపొందడంతో భారత్ ఎరిస్థితి 'ఏ' గ్రూప్‌లో మరింత పటిష్టం చెందినది. ఇప్పుడు న్యూజిలాండ్‌కంటె భారత్‌కు ఒక్క పాయింటు మాత్రమే తక్కువ.

నిన్న న్యూజిలాండ్ జపాన్‌ను వోడించి మొత్తం ఇప్పటి దాకా 7 పాయింట్లు సంపాదించగలిగింది.

భారత్ ఆరు పాయింట్లు సంపాదించి ద్వితీయ స్థానంలో వున్నది.

పశ్చిమ జర్మనీ జట్టు తూర్పు జర్మనీని 3—2 గోలుల తేడాతో వోడించింది. పశ్చిమ జర్మనీ కూడా ఆరు పాయింట్లు సంపాదించినది కాని, భారత్‌కంటే గోలులు తక్కువ చేయడంవల్ల తృతీయ స్థానంలో వున్నది.

స్పెయిన్ నిన్నటి పోటీలో వోడిపోయి 5 వ స్థానానికి దిగిపోయింది. బెల్జియం నాల్గవ స్థానంలో వున్నది.

నిన్న బెల్జియం మెక్సికోను 4—0 గోలుల తేడాతో వోడించింది.

(బి) గ్రూప్‌లో పాకిస్తాన్ జట్టు 8 పాయింట్లు సంపాదించి ప్రథమ స్థానంలో వున్నది.

ఆస్ట్రేలియా జట్టు మలేసియాను 3—0 గోలుల తేడాతో వోడించింది. ఆస్ట్రేలియా, కీన్యాలు చెరి అయిదు పాయింట్లు సంపాదించినవి.

బ్రిటన్, ఫ్రాన్స్ చేతిలో వోడిపోయింది.

స్పెయిన్, బ్రిటన్‌ల నిరసన

భారత్ చేతిలో వోడిపోయిన స్పెయిన్, ఫ్రాన్స్ చేతిలో వోడిపోయిన బ్రిటన్‌లు నిన్న తమ నిరసన తెలియజేసినవి.

స్పెయిన్ తమ ఆట రెండు నిమిషాలు ముందుగా పూర్తి అయినట్టు నిరసన తెలిపి, అధికారులు దీనిని అంగీకరించిన అనంతరం తమ నిరసన ఉపసంహరించుకున్నది. అంపైర్లా చేతిగడియారాలలో తేడా వల్ల ఇది జరిగింది.

ఫ్రాన్స్ సాధించిన గోలు "ఆఫ్‌సైడ్" గోలు అని చెబుతూ బ్రిటన్ తెలిపిన నిరసనను అధికారులు త్రోసిపుచ్చారు.

హాకీ పోటీలలో 17 వ తేదీనాటికి ఆయా దేశాలకు వచ్చిన పాయింట్లు :

'ఏ' గ్రూప్.

న్యూజిలాండ్—7 పాయింట్లు (మూడు పోటీలలో గెలిచింది. ఒకటి డ్రా అయింది) భారత్—6 పాయింట్లు (మూడు పోటీలలో గెలిచింది. ఒకటి వోడిపోయింది) పశ్చిమ జర్మనీ—6 పాయింట్లు (మూడు పోటీలలో గెలిచింది. ఒకటి వోడిపోయింది.)

బెల్జియం—4 పాయింట్లు (2 పోటీలలో గెలిచింది. 2 పోటీలలో వోడి పోయింది) స్పెయిన్—4 పాయింట్లు (1 పోటీ గెలిచింది, ఒకటి వోడిపోయింది. 2 డ్రా అయినవి) జపాన్—3 పాయింట్లు (1 గెలిచింది. 2 వోడిపోయింది 1 డ్రా అయింది.) తూర్పు జర్మనీ—2పాయింట్లు. మెక్సికో •

'బి' గ్రూప్ : పాకిస్తాన్—8 పాయింట్లు, (4 పోటీలలో గెలిచింది.)

ఆస్ట్రేలియా—5 పాయింట్లు (2 పోటీలలో గెలిచింది. ఒకటి వోడిపోయింది. ఒకటి డ్రా అయింది.)

కీన్యా—5 పాయింట్లు (2 పోటీలు గెలిచింది. 1 వోడిపోయింది. ఒకటి డ్రా అయింది.)

హాలండ్—4 పాయింట్లు.

బ్రిటన్—3 పాయింట్లు.

మలేసియా—3 పాయింట్లు.

ఫ్రాన్స్—3 పాయింట్లు.

అర్జెంటీనా—1 పాయింటు.

స్మిత్, కార్లస్‌ల సస్పెన్షన్

మెక్సికోసిటీ, అక్టోబర్ 18 : ఒలింపిక్ క్రీడోత్సవాలలో ప్రదర్శనలు జరిపిన అమెరికన్ నీగ్రో క్రీడాకారులు టామీ స్మిత్, జాన్ కార్లస్‌లను అమెరికన్ ఒలింపిక్ సంఘం సస్పెండ్ చేసిందని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘానికి సన్నిహితవర్గాలవారు చెప్పారు. వారిని సాధ్యమయినంత త్వరలో ఒలింపిక్ గ్రామం విడిచి వెళ్లిపోవాలని కూడా ఆదేశించారు.

200 మీటర్ల పరుగు పోటీలలో స్వర్ణ పతకం పొందిన స్మిత్, కాంస్య పతకం పొందిన కార్లస్‌లకు పతకాలు బహూకరిస్తున్న సమయంలో అమెరికన్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమెరికా జాతీయగీతాలాపన చేస్తున్నప్పుడు వారు నేలచూపులు చూస్తూ నాజీపద్ధతి వందనం చేశారు.

గురువారం ఫైనల్స్ పోటీల అనంతరం ఆ యా దేశాలకు లభించిన పతకాల వివరాలు:

	స్వర్ణ	రజత	కాంస్య
అమెరికా	8	2	4
రష్యా	5	5	6
హంగరీ	2	4	4
కీన్యా	2	3	1
ఫ్రాన్స్	2	0	1
రుమేనియా	2	1	0
బ్రిటన్	1	2	1
పశ్చిమజర్మనీ	1	2	1
ఆస్ట్రేలియా	1	2	1
జపాన్	1	1	1
తూర్పుజర్మనీ	1	1	1
ఇరాన్	1	1	0
పోలాండ్	1	0	5
స్వీడన్	1	1	0
చెకోస్లావాకియా	1	0	1
టునీసియా	1	0	1
నెదర్లాండ్స్	1	0	0
ఆస్ట్రియా	0	1	1
ఇథియోపియా	1	1	0
బ్రెజిల్	0	1	0
జమైకా	0	1	0
మెక్సికో	0	1	0
ఫిన్లాండ్	0	1	0
డెన్మార్క్	0	1	0
ఇటలీ	0	0	3

(7వ కాలం తరువాయి)

చెందిన ఫ్రాన్సిస్కో బల్లో ఇరాన్‌కు చెందిన మాన్సూర్ మెహ్ డిజడెను వోడించాడు.

లైట్ హెవీ వెయిట్‌లో మంగోలియాకు చెందిన మాన్గెమ్ ఫిలాలి అర్జెంటీనాకు చెందిన విక్టర్ వెర్నిక్‌ను వోడించాడు.

తూర్పు జర్మనీకి చెందిన క్రిస్టోఫ్ హాన్ 50 కిలో మీటర్ల నడక పోటీలో గెలుపొందాడు.

4 + 100 మెడ్లెరిలేలా అమెరికా జట్టు స్వర్ణ పతకం పొందినది.

5 వేల మీటర్ల పరుగులో టునీసియాకు చెందిన గుమ్మపుడి స్వర్ణ పతకం పొందాడు.

కీన్యాకు చెందిన కినోకు రజత పతకం, టెయాకు కాంస్య పతకం లభించాయి.

110 మీటర్ల హర్డిల్స్ ఫైనల్‌లో అమెరికాకు చెందిన విల్లీ డావెన్‌పోర్ట్ 13.3 సెకండ్లలో పూర్తిచేసి స్వర్ణపతకం పొందాడు. మరొక అమెరికన్ ఎర్విన్ హాక్‌కు రజతపతకం, ఇటలీకి చెందిన ఎడ్డీ ఒర్టజుకు కాంస్య పతకం లభించాయి.

ట్రిపిల్‌జంప్ పోటీలో రష్యాకు చెందిన విక్టర్ సనీవ్ స్వర్ణపతకం పొందాడు. బ్రెజిల్‌కు చెందిన నెల్సన్ ప్రూడెన్సియో రజతపతకం ఇటాలియన్ గాసెప్పి జెంటికి కాంస్య పతకం పొందాడు. సనీవ్ ప్రపంచ రికార్డును అధిగమించాడు.

పురుషుల 400 మీటర్ల ఫ్రీస్టయిల్ రిలే ఈత పోటీలో అమెరికాజట్టు స్వర్ణపతకం పొందినది.

రష్యాకు రజతపతకం, ఆస్ట్రేలియాకు కాంస్య పతకం లభించాయి. అమెరికాజట్టు 3 నిమిషాల 2.17 సెకండ్లలో పోటీ పూర్తి చేసింది.

చెకోస్లావాకియాకు చెందిన మిలోస్లావా జెలోకోవా స్ట్రీం హైజంప్‌లో స్వర్ణపతకం పొందినది.

సోవియట్ యూనియన్‌కు చెందిన అంటోనినా ఒకరోకొవ్ రజతపతకం రష్యాకు చెందిన వెలెంటినా కోజ్యార్ కాంస్య పతకం పొందారు.

1000 మీటర్ల సైక్లింగ్ పోటీలో ఫ్రాన్స్‌కు చెందిన పీర్రె లాటెంటర్‌కు స్వర్ణ పతకం లభించింది.

డెన్మార్క్‌కు చెందిన నీల్స్ ఫ్రెడ్‌బోర్గ్‌కు రజతపతకం, పోలెండుకు చెందిన జనూస్ కిర్‌కోవిస్కీకి కాంస్యపతకం లభించాయి.

హామర్ త్రోలో హంగరీకి చెందిన గ్యులా యానిలోవిస్కీ కొత్త ఒలింపిక్ రికార్డు నెలకొల్పాడు.

క్రీడారంగం:

5 వేల మీటర్ల పరుగులో టునీసియాకు స్వర్ణపతకం

సైక్లింగ్‌లో ఫ్రాన్స్‌కు, ట్రిపిల్ జంప్, వెయిట్ లిఫ్టింగ్‌లో రష్యాకు ప్రథమ స్థానం

మెక్సికోసిటీ, అక్టోబరు 18 :

ఇక్కడ జరుగుతున్న ఒలింపిక్ పోటీలలో నిన్న 5 వేల మీటర్ల పరుగులో టునీసియాకు చెందిన మహమ్మద్ గమోదీకి స్వర్ణ పతకం లభించింది. వెయ్యి మీటర్ల సైక్లింగ్‌లో ఫ్రాన్స్‌కు, ట్రిపిల్ జంప్ ను, లైట్ హెవీ వెయిట్ వెయిట్ లిఫ్టింగ్‌లోను రష్యాకు, 400 మీటర్ల ఈత పోటీలో అమెరికాకు స్వర్ణ పతకాలు లభించినవి.

ఇక్కడ జరుగుతున్న ఒలింపిక్ పోటీలలో నిన్న (క్వాలిఫికేషన్స్‌లో) అమెరికాకు చెందిన రాల్ఫ్ బ్రాస్టన్ లాంగ్‌జంప్‌లో కొత్త ఒలింపిక్ రికార్డు స్థాపించాడు. అతడు 8.27 మీటర్ల దూరం దూకాడు.

స్వీడన్‌కు చెందిన జార్న్‌ఫెర్మ్‌కు పెంటాథలన్‌లో స్వర్ణ పతకం లభించింది. టీమ్ పెంటాథలన్ షైటింగ్ పాంగరీకి లభించింది.

వెయిట్ లిఫ్టింగ్‌లో లైట్ హెవీవెయిట్ పోటీలో రష్యాకు స్వర్ణ, రజత పతకాలు లభించాయి.

బారిస్ సెవిటెస్కి, వ్లాడిమిర్ బెల్యాన్‌లు ఈ పోటీలో గెలిచారు. (485 కిలోల బరువు ఎత్తారు)

పోలెండ్‌కు చెందిన నార్బర్ట్ ఒజిమెక్ 472.5 కిలోల బరువు ఎత్తి కాంస్య పతకం పొందాడు.

కుస్తీ పోటీలో ముక్తియార్ సింగ్ ఓటమి

వెల్టర్ వెయిట్ డివిజన్ ఫ్రీస్టయిల్‌కుస్తీ పోటీలలో భారత్‌కు చెందిన ముక్తియార్ సింగ్ రష్యాకు చెందిన వై. షకురడోవ్ చేతిలో వోడిపోయాడు.

ఇరాన్‌కు చెందిన ఆలి మహమ్మద్ మొమెనీ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన కయూమ్ అయూబ్‌ను వోడించాడు.

మిడిల్ వెయిట్ పోటీలో రుమేనియాకు

(మిగతా 4 వ కాలంలో)

భారత ప్రభుత్వం
ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ

ఈ క్రింద వివరించిన పనులకు వరుసగా (1)వ నెంబరు లేదీ 4—11—68 వరకున్ను (2)వ నెంబరు లేదీ 2—11—68 వరకున్ను విడివిడిగా సెండర్లను రీజనల్ డైరెక్టర్ (ప్రడ్) సదరన్ రీజియన్, శాస్త్రి భవన్, 35, వాలోస్ రోడ్, మద్రాస్—6 వారిచే కోరబడుచున్నవి.

(1) లేదీ 5—12—1968 నుండి రెండు యేండ్ల కాలము మద్రాస్ పోర్టర్ నుండి క్రోమ్‌పేట యందలి సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ నందు గల ఎస్. సి. ఐ. గిడ్డంగులకు ఆహార ధాన్యములు/ ఫర్టిలైజర్లు వగైరాలు రవాణా చేయుటకై రవాణా కంట్రాక్టర్లను నియమించుట— ఎస్టిమేటు విలువ రు. 1,75,000.

(2) ప్రభుత్వము వారిచే నియమింపబడగల లేదీ నుండి, రెండు యేండ్ల కాలము నాగపట్టణము నుండి, ఆహార ధాన్యముల / ఫర్టిలైజర్లు వగైరా మన్నారుగుడి / మరియు తంజావూరు నందున్న సి. డబ్ల్యు. కార్పొరేషన్ నందలి ఎస్. సి. ఐ. గిడ్డంగులకు రవాణా చేయుటకై కంట్రాక్టర్లను నియమించుటకు — ఎస్టిమేటు విలువ:— రు. 15,00,000.

ఒక్కొక్క పనికి చెందిన ఒక్కొక్క రెండేరు సెట్టు ఖరీదు రు. 15/—ఇతర వివరములకు 16—10—68 & 23—10—68 లేదీలు గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరడమైనది.

davp 537 (101)/68



Printed and Published for NageSwara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-2. Phone: Sambhu prasad Phone 5667 5226.